

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
శనివారం 11 అక్టోబర్ 2025


# దామా నెల్లూరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షులుగా గాడి!





## బొక్క బోర్లా పడ్డా తాటిపర్తి

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజికవర్గం పరిధిలోని సూళ్లూరుపేట మండలం దామానెల్లూరు రైతు సేవాసహకార సంఘం అధ్యక్షుడుగా మంగా నెల్లూరు గ్రామానికి చెందిన గాడి నారాయణ రెడ్డిని అధ్యక్షులుగా పార్టీ అధిష్టానం నుంచి ఆదేశాలు జారీచేశారు. డైరెక్టర్లుగా దామానెల్లూరు పంచాయతీ దేగవారికండ్రిగ గ్రామానికి చెందిన పుట్టు విజయకుమార్, మంగళంపాడు గ్రామానికి చెందిన ధనపాల్‌ను ఎన్నుకోవడం జరిగింది. దీంతో కొన్ని సంవత్సరాలుగా తెలుగు దేశం పార్టీ కోసం కష్టపడిన వారిని పార్టీ గుర్తించి సరైన నాయుకుడికే పదవి దక్కిందని ఆయా పంచాయితీల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గాడి నారాయణ రెడ్డి మాట్లాడుతూ నా సేవలను గుర్తించి సూళ్లూరు పేట నియోజిక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ఇన్‌చార్జ్ నెలవల సుబ్రమణ్యం, నా మీద నమ్మకంతో నాకు పదవి అవకాశం కల్పించిన నిలవల కుటుంబానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ జేశారు.

**ప్రయత్నించి బొక్క బోర్లాపడ్డా తాటిపర్తి....** సూళ్లూరుపేట మండలం ఉగ్గు మూడి గ్రామ పంచాయతీ సర్పంచ్ తాటిపర్తి శ్రీనివాసులు రెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకొని సర్పంచ్‌గా గెలిచిన సంగతి తెలిసిందే. కన్నతల్లికి అన్నంపెట్టనివాడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయించాడు అన్న చందంగా సొంత ఊర్లో గౌరవం దక్కించుకోని శ్రీనివాసులు రెడ్డి, పదవుల కోసం 2024లో జరిగిన ఎన్నికలో తెలుగుదేశం పార్టీలో చేరి పసుపు కండువా కప్పించుకున్నాడు. దీంతో ఆయనను గెలిపించిన వైసిపి కార్యకర్తలు ఇటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు దూరం కావడం విశేషం. నాకు మండల స్థాయిలో పదవి లేదా సొసైటి అధ్యక్షులుగా అవకాశం కల్పించాలని కోరారు. దీంతో దామా నెల్లూరు సొసైటి అధ్యక్షులుగా శ్రీనివాసులరెడ్డి పేరు తెరపైకి తేవడంతో తెలుగుదేశం పార్టీలో కొంత గందరగోళం నెలకొంది. దీంతో పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పదవుల కోసం ఆశతో పార్టీలో చేరిన వారికి పదవులు ఇచ్చే ప్రసక్తి లేదనే ఆ దేశాలతో బొక్క బోర్లాపడ్డా తాటిపర్తి శ్రీనివాసులురెడ్డి, పార్టీ కోసం కష్టపడ్డ గాడి నారాయణ రెడ్డి అధ్యక్ష పదవి దక్కించుకోవడం జరిగింది. దీంతో సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డికి పుట్టినిల్లు, మెట్టినిల్లు, దూరం కావడంతో గప్ చిప్‌గా ఉన్నట్లు తెలుస్తోంది.

# నూతన పరిశోధనలకు పెద్దపీట వేస్తా

**వర్సిటీలో రీసెర్చ్ రంగాన్ని కొంతపుంతలు తొక్కిస్తాం**

**అందరి సహకారంతో వర్సిటీని ప్రథమ స్థానంలో నిలుపుతా**

**శ్రీవారి పాదాల చెంత వీసీగా అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా**

**వీసీగా బాధ్యతలు చేపట్టిన తాతా నర్సింగరావు వెల్లడి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో నూతన పరిశోధనలకు పెద్దపీట వేసి దేశం



లోనే ప్రథమ స్థానంలో వర్సిటీగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని నూతన వీసీ తాతా నర్సింగరావు తెలిపారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ అడ్వాన్స్ రీసెర్చ్‌సెంటర్ డైరెక్టర్‌గా, ఐఐటీలో అనుబంధ ఆచార్యులుగా పనిచేస్తున్న ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ఎస్వీయూ ఉప కులపతిగా మూడు సంవత్సరాల కాలపరిమితో నియమించింది. ఈ మేరకు శుక్రవారం ఎస్వీయూ నూతన వీసీగా బాధ్యతలు చేపట్టిన ఆయన మీడియాతో మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎస్వీయూకు వీసీగా తనకు అవకాశం రావడం గర్వంగా ఉందన్నారు. శ్రీవారి ఆశీస్సులతో బోధన, బోధనేతర సిబ్బంది సహకారంతో వర్సిటీని అభివృద్ధి

మిగతా 2లో

# జీఎస్‌టి 2.0 ధరలపై వినియోగదారులకు అవగాహన అవసరం

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిఎస్‌టి 2.0 ద్వారా ధరల తగ్గింపుపై వినియోగదారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరు పట్టణం జ్యోతిరావుపూలే బిసి భవన్‌లో కమర్షియల్ ట్యాక్స్ ఆధ్వర్యం ఏర్పాటు చేసిన సూపర్ జిఎస్‌టి– సూపర్ సేవింగ్ ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, నగర మేయర్ అముదతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, నగర పాలక కమిషనర్ నరసింహ ప్రసాద్, పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య మానవుడికి మేలు కలిగేలా జిఎస్‌టి 2.0 ద్వారా పన్ను విధానంలో సంచలనాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సూపర్ జిఎస్‌టి – సూపర్ సేవింగ్ సందర్భంగా రెండు రోజుల ఎగ్జిబిషన్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎగ్జిబిషన్‌లో ఎలక్ట్రానిక్ వస్తువులు, కిచెన్, మైక్రో ఇరిగేషన్, చేనేత, ఎల్ఐసి లాంటి ఇతర అంశాలకు సంబంధించి 44 స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కల్గించే విధంగా జిఎస్టి శ్లాబులను ప్రభుత్వం సవరించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. దీనిని



ప్రజలంతాసద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వాణిజ్య పన్నుల శాఖ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు చేసిన రెండు రోజుల ప్రదర్శన, విక్రయాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో రిలైన్స్ డిజిటల్, వింసన్స్ ఎంటర్ ప్రైసెస్, వినోద్ ఎలెక్ట్రోనిక్స్, సోనోవిజన్, సత్య, ప్రెస్‌స్టేజ్, పిజియన్, కల్పనా

మిగతా 2లో

# జీతం ఎప్పుడు ఇస్తారు సార్..

**యూనివర్సిటీ ఉద్యోగులు విసీకి ఆవేదన**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో ఉద్యోగులు ఈనెల జీతాలు రాకపోవడంతో నరకయాతన అనుభవిస్తున్నారు. నేను బాధ్యతలు స్వీకరించిన వీసీ తాత నర్సింగరావు తమ ఆవేదనను గుర్తించి జీతాలు ఇప్పించేందుకు కృషి చేయాలని వేడుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచి ఒక నెల కూడ సక్రమంగా వేతనాలు చెల్లించిన దాఖలాలు లేవు. దీంతో వర్సిటీలోని శాశ్వత బోధన, బోధనేతర సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. నెల ప్రారంభమై 11వ తారీఖు నడుస్తున్నా ఇప్పటివరకు కనీసం అధ్యాపకులకు, నాన్ టీచింగ్ సిబ్బందికి, పెన్షనర్లకు వేతనాలు అందలేదు. దీంతో ఈఎంఐలు, నెలవారి రుణాలు, వడ్డీలు చెల్లించలేక అపరాద రుసుములకు గురవుతున్నారు. కుటుంబం కనీస అవసరాలు తీర్చుకోలేక బంగారు ఆభరణాలు తాకట్టుపెట్టుకుని అవసరాలు తీర్చుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నూతన విసి తమ ఇబ్బందిని గుర్తించి త్వరగా జీతాలు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకుని సమయానికి వేతనాలు చెల్లించాలని లేని పక్షంలో ఉద్యమిస్తామని ఉద్యోగుల హెచ్చరిస్తున్నారు.

# లైసెన్స్‌లేని బాణాసంచా రవాణాను సీజ్ చేసిన పోలీసులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో అక్రమ పటాసులు నిల్వ, రవాణాపై జిల్లా పోలీస్ శాఖ కఠిన హెచ్చరిక జారీ చేసింది,తిరుపతి జిల్లా పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంపై శుక్రవారం పోలీసులు రెండు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు.అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కంటైనర్‌లో రేణిగుంట అర్బన్‌పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక లారీలో అక్రమంగా భారీ మొత్తంలో బాణాసంచా రవాణా చేస్తున్నట్లు గుర్తించి, పోలీసులు వాటిని సీజ్ చేశారు.ఈ రవాణాకు సంబంధించి బాధ్యులైన వ్యక్తులపై చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, అరెస్టులు చేసి, సంబంధిత వాహనాలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

**జిల్లా పోలీస్ శాఖ హెచ్చరిక....** బాణాసంచా ఉత్పత్తి, నిల్వ, రవాణా విక్రయం చట్టబద్ధ అనుమతులు (లైసెన్స్) కలిగిన వ్యక్తులు లేదా సంస్థల ద్వారానే జరగాలి. లైసెన్స్ లేకుండా బాణాసంచా, నిల్వ చేయడం, రవాణా చేయడం లేదా విక్రయించడం నేరం. ఇలాంటి చర్యలపై ఎటువంటి

మిగతా 2లో



## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీఓ

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** వర్షాలు పట్ల ఎస్ఆర్ పురం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఆర్ పురం ఎంపీడీవో వనజ అన్నారు గురువారం రాత్రి కురిసిన అతి భారీ వర్షానికి ఎస్ఆర్ పురం మండలంలో పాతపాలెం వాగు జిఎంఆర్ పురం వాగు పాపిరెడ్డిపల్లి వాగు ఎగవకమ్మకండిగా వాగు నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నది గ్రామాల్లో ప్రజల్లో పిల్లలు నీరు ఉదృతంగా ప్రవహిస్తున్నప్పుడు నీటి ప్రవాహంలోకి వెళ్లకూడదు అని తెలిపారు అలాగే మండల లో ఉన్న సచివాలయ సిబ్బందిని గ్రామంలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా సచివాలయ సిబ్బంది మండల అధికారులు అందుబాటులో ఉంటామన్నారు.



## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్పై స్థానిక ఎంపీడీవో కార్యాల ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన జీఎస్టీ 2.0లో ధరలను గురించి వివరించారు. ఇన్చార్జ్ ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్ ప్రసంగిస్తూ ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ 2.0వల్ల సామాన్యులకు లాభదాయకమన్నారు.ఎండి ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రత్యేక అవసరాల పిల్లలకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్ల పంపిణీ

**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** తవణంపల్లి మండలంలోని భవిత కేంద్రంలో అలింకో సంస్థ సహకారంతో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి, గాలి దిలీప్, ఎంఈఓ హేమలత, మోహన్‌రెడ్డి హాజరై పిల్లలకుకిట్లను అందజేశారు. మండలఅధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి మాట్లాడుతూ భవిత భవన నిర్మాణానికి కావలసిన అన్ని సదుపాయాలను తమ కుటుంబం తరపున అందిస్తామని, అలాగే భవిత పిల్లలకు పెన్షన్లు అందకపోయినా, వాటిని స్వయంగా కల్పించే ప్రయత్నం చేస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, ఎంఈఓలు ప్రేమలత, మోహన్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏఈ మునిరత్నం, విద్య ఉపాధ్యాయులు దేవేంద్ర, దిలీప్, భవిత పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఎడతెరిపి లేని వర్షం... స్థంభించిన జనజీవనం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా వర్షాలు కురవడంతో జనజీవనం స్తంభించిపోయింది. దీంతో మండల ప్రజలు పనులకు ఆటంకాలు ఏర్పడ్డాయి. రోజంతా ప్రజలు ఇండ్లకే పరిమితమైనారు. ప్రజలు అత్య వసరా పరిస్థితులలో మాత్రమే ఇంటి నుండి బయటకు వస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉరుములు మెరుపులతో ఈదురు గాలులతో మోస్తారు వర్షం కురవడంతో పిడుగులు పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. వర్షాలు కారణంగా వివిధ రకాల కూరగాయల పంటలు, పూల తోటలు, వరి పంట, వేరుశనగ పంట, నేలమట్టమవుతున్నాయన్నారు. కొన్ని గ్రామాలలో విద్యార్థిని విద్యార్థులు ఉదయం పాఠశాలలకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



## వ్యవసాయ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే

### తనపై నమ్మకంతో చైర్మన్ పదవి ఇచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిసిన చిల్లకూరు నీరజమ్మ

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** గూడూరు వ్యవసాయ శాఖ మార్కెటింగ్ కమిటీ చైర్మన్,డైరెక్టర్ల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ శుక్రవారం పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలకు పెద్దపీఠ వేసిందన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారి ప్రభుత్వం గుర్తించి పదవులు ఇవ్వడం సొంతోషదాయకమన్నారు. గూడూరు వ్యవసాయ శాఖ మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా నీరజమ్మ, వైస్‌చైర్మన్‌గా సోమిశెట్టి చెంచురరామయ్య, డైరెక్టర్లుగా కొండా రామచంద్రారెడ్డి, పెజాయి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఆరికట్ల మల్లికార్జున్ నాయుడు, గాలి ప్రకాష్‌నాయుడు, నెలటూరు సుప్రజ, కొండూరు కిష్టమ్మ, మేకల కిషోర్, మనుబోలు కిష్టయ్య,షేక్ పర్వీన్, పంటా నిర్మలమ్మ, కోడూరు హేమలత, షేక్‌మహ్మద్ జాకీర్, కీర్తి పాటి సుధ, మల్లిశ్యామల, వేములసునీల్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర లైవ్ స్టాక్ డైరెక్టర్ గుండాల లీలావతి,చిల్లకూరు పట్టాభిరామిరెడ్డి,పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏ.డి గోపి నాయక్, సురేష్ బాబు, ముచ్చకాయల నందకుమార్, కొండూరు వెంకటేష్ రాజు,కొండా రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి నెలటూరు చిరంజీవి, చిల్లకూరు దశరథరామిరెడ్డి, పెనుబోలు జానికిరామి రెడ్డి, యదనపర్తి భాస్కర్ రెడ్డి, తీగల చంద్రశేఖర్, పాపరెడ్డి పురుషోత్తమ రెడ్డి, సిద్దారెడ్డి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



## నూతన పరిశోధనలకు పెద్ద పీట వేస్తా

(మొదటిపేజీ తరువాయి)

పథంలో నడుపుతానని స్పష్టం చేశారు. వర్సిటీలో నిపుణులైన అధ్యాపకులు, బోధననేతర సిబ్బంది ఉన్నారని అందరిని కలుపుకుని ముందుకు వెళ్లానని ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేస్తానన్నారు. తాను సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రపతి అవార్డులు సాధించి, దేశ విదేశాలలో పలు రీసెర్చ్ రంగాలలో పనిచేశానన్నారు. ఐఐటీ, ఎన్ఐటీ సంస్థలలో పని చేసిన అనుభవం ఉండటంతో నూతన టెక్నాలజీని ఉపయోగించి రీసెర్చ్ రంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. వర్సిటీలో విద్యార్థులసమస్యలను పరిష్కరించడంతో పాటుఉపాధి, ఉద్యోగావకాశాల కల్పనే ధ్యేయంగా ముందడుగు వేస్తామన్నారు. ఎస్వీయూ పరిధిలోని వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్, డీన్లు, శాఖాధిపతులు, ఇంజనీర్, బోధన, బోధనేతర సిబ్బంది నూతన వీసీకి ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపారు.

## జీఎస్‌టి 2.0 ధరలపై వినియోగదారులకు అవగాహన అవసరం

(మొదటిపేజీ తరువాయి)

హెూమ్ నీడ్స్, హిందూస్తాన్, ఎల్ఐసి, ఎస్‌బిఐ లైఫ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసి బ్యాంక్, స్టార్ హెల్త్, శ్రీరామ్ చిట్స్, యూనైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీలు, ముష్కన్, మైక్రో టెక్నాలజీ, రవి ఎంటర్ ప్రైసెస్, స్టార్ ఎంటర్ ప్రైసెస్, సాయి మిల్లెట్, ప్రియాంక కలెక్షన్స్, ఫూడ్స్ అండ్ ఇన్స్ లిమిటెడ్, లక్ష్మీ ప్రొవిజన్స్, జయా సిల్క్స్, మిల్లెట్ లడ్డూ అండ్ స్నాక్స్, వరసిద్ధి వినాయక ట్రేడర్స్, రంగా మోటార్స్, మయూర్ ఏజెన్సీస్, శ్యామ్ మోటార్స్, వేణుగోపాల్ ఆటో మొబైల్స్, సోనో విజన్, ఫ్రీజ్ పాయింట్, సాయిసంపత్ ఫ్రీజ్ పాయింట్, ఎస్.ఎస్.కంప్యూటర్స్, హెచ్‌పి కంప్యూటర్స్, రత్నం మిల్‌స్టోర్స్, గాంధిమిల్ స్టోర్స్, ఎస్ఎల్ఆర్ సైకిల్స్, టైర్ హౌస్, రవీరా సర్జికల్స్, ఎస్‌విఎన్ ఆప్టికల్స్, వాసు ఆప్టికల్స్, పవన్‌శేఖర్ ఆటో మొబైల్స్, స్కై సోలార్ ప్రొడక్ట్స్, మైక్రో టెక్నాలజీస్, ఇండో అమెరికన్ వాటర్ సిస్టమ్స్, స్టార్‌ఇన్సూరెన్స్, లక్ష్మి హుందాయ్, జైభేరి ఆటో మొబైల్స్, బజాజ్ ఇన్సూరెన్స్ తదితర సంస్థలు స్టాల్స్ ఏర్పాటు చేసి, జిఎస్టి తగ్గింపు ప్రయోజనాలను అందిస్తున్నాయి. ఈ స్టాల్స్ అన్నిటినీ కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ వినియోగదారులకు ప్రయోజనం కల్గించే విధంగా జిఎస్‌టిని నాలుగు శ్లాబుల నుంచి రెండే శ్లాబులకు పరిమితం చేయడం జరిగిందన్నారు. సామాన్యులు ఉపయోగించే 99శాతం వస్తువులను 5 శాతం శ్లాబు పరిధిలోకి చేర్చారని, ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలను 18శాతం పరిధిలోకి తెచ్చారని, ఆరోగ్యభీమాపై పన్నును పూర్తిగా తొలగించారన్నారు. దీని వల్ల సామాన్య ప్రజలకు అవసరమైన ముఖ్యమైన వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని వివరించారు. ఈ ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకు సూపర్ జిఎస్‌టి-సూపర్ సేవింగ్స్ పేరుతో నెలరోజుల పాటు ప్రచార కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాలు నుంచి జిల్లా వరకు అన్ని స్థాయిల్లో భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజలకు చైతన్యం కల్గించేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. తగ్గిన ధరలను వివరిస్తూ షాపుల దగ్గర కూడా బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇంటింటి ప్రచార కార్యక్రమాలతో పాటు పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు వద్ద కూడా ప్రత్యేక సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు. జిఎస్టి తగ్గింపు వల్ల సామాన్యులపై భారాలు తగ్గుతాయని, ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు రావడం ద్వారా, ఉపాధి అవకాశాలు పెరిగేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిఎస్‌టి జాయింట్ కమిషనర్ ఎ.రవీంద్ర నాథ్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జిఎస్టి పి.మహేష్ కుమార్, దీప్తి అసిస్టెంట్ కమిషనర్ బి.శ్రీనివాసులు రెడ్డి, టీమ్ మెంబర్లు ఏ.రాజగోపాల్ రెడ్డి, నాగరాజులు, నాగరాజులు, సునీల్ కుమార్, డీకే హరిప్రసాద్, ఎన్.రణవీర్, కే.భార్గవ్, పి.శోభన, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడి కార్డులు, టైలు పంపిణీ

**తడ, మేజర్‌న్యూస్:** తడ కండ్రిగలో ఉన్న ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులందరికి తడ మండల విద్యాశాఖ అధికారి, చేతులమీదుగా ఐడి కార్డులు, టైలు, విద్యార్థినిలకు రిబ్బన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తడ కండ్రిగ ప్రధానోపాధ్యాయులు శ్రీపతి సురేంద్ర, బి.సతీష్, జి.మాల కొండయ్య, టి.అనురాధ పాల్గొన్నారు.



## లైసెన్స్ లేని బాణాసంచా రవాణా ను సీజ్ చేసిన పోలీసులు

(మొదటిపేజీ తరువాయి)

సడలింపులు లేవు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలు ప్రజల ప్రాణా



లకు, ఆస్తులకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగించే అవకాశం ఉన్నందున, తిరుపతి జిల్లా పోలీసులు ఇటువంటి చట్టవ్యతిరేక చర్యలపై కట్టుదిట్టమైన పర్యవేక్షణను కొనసాగిస్తున్నారు.

**ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి....** లైసెన్స్‌లేని బాణాసంచా కొనుగోలు చేయవద్దు. ఎవరైనా అక్రమంగా పటాకులు నిల్వ లేదా రవాణా చేస్తే,



వెంటనే డయల్ 112 లేదా పోలీస్‌స్టేషన్‌కి సమాచారమివ్వాలన్నారు.

**ప్రజల భద్రత-మా ప్రాధాన్యత....** జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఐపీఎస్, హెచ్చరిస్తూపటాసులు/బాణాసంచా అనుమతి లేకుండా నిల్వ లేదా రవాణా చేయడం చట్టపరంగా తీవ్రమైన నేరం. ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనే వారిని ఉపేక్షించేది లేదు కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలు చట్టాన్ని గౌరవించి, భద్రతకై పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

# వీసీకి టిఎన్ఎస్ఎఫ్ సన్మానం



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన తాత నర్సింగరావును తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ శుక్రవారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్స్

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని విద్యానగర్లోని ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం



స్నోవాసిస్(హెడ్ఆఫీస్‌హైదరాబాద్, ఒంగోలు) విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహిం చారు. కంపెనీ ప్రతినిధులు కిషోర్ (సీనియర్ ఆపరేషన్ మేనేజర్)మొత్తం 430 మంది ఈ ఎంసకలలో పాల్గొనగా మొదటి రౌండ్లో 76 మంది రెండవ రౌండ్కి ఎంపికయ్యారు. రెండవ రౌండ్లో 20మంది 14 మంది మూడవ రౌండ్క ఎంపికయ్యారు. ఈ విదంగా 'బెన్నికల్ రౌండ్–2ని ఆన్లైన్‌లో నిర్వహించిన తరువాత హెచ్.ఆర్ రౌండ్‌లో కంపెనీ నాడు విద్యార్థులను ఎంపిక చేస్తారని కళాశాల డైరక్టర్ డా. వి.విజయకుమార్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రాంగణ ఎన్నికల అధికారి డా.కిసౌందర్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# నవ సంధి వినాయక ఆలయం అభివృద్ధి పనులు పూర్తి చేయండి

## ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీకాళహస్తీశ్వర స్వామి అనుబంధ ఆలయం నవ సంది వినాయక స్వామి దేవాలయం బేరి వారి మండపం వద్ద ఉన్న విఘ్నేశ్వరస్వామి ఆలయం పునర్ని ర్మాణం కొరకు ఆలయ అధికారులతో పాటు కలిసి త్వరలో చేయబోవు అభివృద్ధి పనులు గురించి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి చర్చించారు. తొందరగా పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు సిబ్బంది ఘనంగా సత్కారం

**కుప్పం, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర 2025 అవార్డు పొందిన మున్సిపల్ కమిషనర్



శ్రీనివాసరావును మున్సిపల్ కార్యాలయం నందు సిబ్బంది శుక్రవారం ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా స్వచ్ఛ్ ఆంధ్ర 2025 అవార్డును స్వీకరించిన సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది శాలువతో సత్కరించి, ఫోటోను కమిషనర్‌కు బహుమతిగా అందించారు. మున్సిపాల్టీ అన్ని రంగాల్లో సర్వతో ముఖాభివృద్ధి చెందడం ముఖ్యంగా పారిశుద్యం అంటువ్యాధుల నిర్మూలన, తాగునీటి సరఫరా, మౌళిక సదుపాయాల కల్పన వంటి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా ప్రజలకు చేరువ చేస్తూ కమిషనర్, చైర్మన్ చేసిన కృషి వల్లనే ఈ అవార్డు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యాయామంతో మానసిక వైకల్యం తగ్గుతుంది

**గూడూరు, మేజర్‌న్యూస్:** మానసిక వైకల్యం తగ్గుదలకు క్రమం తప్పక వ్యాయామం అవసరమని సీనియర్ సివిల్ జడ్జి బి రాజేష్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ మెంటల్ హెల్త్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి రాజేష్ మాట్లాడుతూ 1996వ సంవత్సరం నుండి వరల్డ్ మెంటల్ హెల్త్ డే అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ రిపోర్ట్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా మానసిక వైకల్యంతో 50 కోట్ల మంది పైగా ప్రజలు ఉన్నారని, వీరికి ఏ విధమైన అవగాహన కల్పించాలి, వారిని మరలా అవగాహనతో పాటు ఏ విధమైన కార్యక్రమాలు చేస్తే మానసిక దౌర్భల్యం అనేది ఏ విధంగా తగ్గుతుందనే విషయాన్ని ప్రతి సంవత్సరం షెడ్యూల్ ప్రకారం ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు డబ్ల్యుహెచ్వోలో 150 దేశాలు సభ్య దేశాలుగా ఉన్నాయని, మానసిక వైకల్యంతో బాధపడుతున్న వారు ప్రతి రోజు వ్యాయామం తప్పని సరిగా చేయాలని ఆ విధంగా చేయడం వల్ల శరీరంలో ఎండాఫీన్ అనే పదార్థాలు వృద్ధి చెంది మైండ్లో ఒక నూతనత్వం అనేది ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భారతి, బార్ ప్రెసిడెంట్ ఉమా శంకర్, సీనియర్ అడ్వకేట్ గోపికృష్ణ, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కోటేశ్వరరావు, ఎస్సై తిరుపతయ్య, బీసీ హాస్టల్ వార్డెన్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం అవసరం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** శారీరకఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం అవసరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రపంచ మానసిక దినోత్సవంపై ర్యాలీ, అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా లీగల్‌సెల్ అథారిటీ జడ్జి భారతి విచ్చేశారు. డిఎంహెచ్ మాట్లాడుతూ ప్రజలకు సారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం అవసరమని వివిధ కారణాలు అనగా జన్యుపరమైన హెచ్చుతగ్గులతో, జీవితంలో కలిగే అనుభవాలతో, కుటుంబంలో ఎవరికైనా ఇంతకుముందు మానసిక సమస్యలు ఉండటం, వీటి కారణంగా మానసిక అనారోగ్యానికి గురవటం జరుగుతుందని. క్షేత్రస్థాయిలో ఇలాంటివి గమనించి వాటిని సరి చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అనంతరం డాక్టర్ గిరి మాట్లాడుతూ మానసిక సమస్యలకు గురైనప్పుడు వెంటనే చికిత్స చేసుకున్నచో ఆరోగ్య వంతులు అవుతారన్నారు. డాక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ ఆహారం ఎక్కువ లేక తక్కువ తీసుకోవడం, ఇతరులతో కలవకపోవడం కూడా ఆరోగ్యానికి సంబంధించిన సమస్య. కావున కలివిడి తత్వంతో అన్ని సమస్యలను ఎదుర్కోపించుకుంటూ ఉన్నట్లయితే దీని నుంచి తప్పించుకోవచ్చు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 5శాతం డిప్రెషన్ బారిన పడుతున్నారు. కౌమార దశలో ప్రతి ఏడు మంది పిల్లల్లో ఒకరు ఈ మానసిక రుగ్మతల నుంచి బాధ పడుతున్నట్లు అంచనా. కావున మనమందరం కలిసి వీటినుంచి ప్రజలను రక్షించవలసిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. సైకాలజిస్ట్ హరీష మాట్లాడుతూ మస్కా సమస్యలకు దూరంగా ఉండ టానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విపుకరించారు. ఈ సమస్యలతో బాధపడుతున్న వారు టెలి మానస్ 14416 కు ఫోన్ చేసి సలహాలను తీసుకొని బయటపడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ డాక్టర్ ప్రవీణ, డెమో జయరాముడు, శ్రీవాణి,శిల్ప, లావణ్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీఎస్టీపై అవగాహన సదస్సు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశ వ్యాప్తముగా సామాన్య ప్రజలకు



అనుకూలంగా తగ్గించిన జిఎస్టిపై అవగాహన కల్పించడం కోసం సూళ్లూరుపేట సత్యసాయి కల్యాణమండపంలో శుక్రవారం జిఎస్ట అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు, జిఎస్టి డిపార్ట్మెంట్ సహాయక కమీషనర్ సుబ్బారావు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు,ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిఎస్టి తగ్గించడం వల్ల మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు కలుగుతుందని,నిత్యవసర వస్తువులు నుండి వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువు తక్కువ ధరలకు వస్తాయన్నారు. ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ పరికరాల ప్రదర్శనను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్, రైతు సేవా సంఘం చైర్మన్ ఎ.జి .కిషోర్ , టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్ రెడ్డి, పచ్చవ మాధవ నాయుడు ,అలవల శ్రీనివాసులు, మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు వాకిచర్ల శాంతా రావు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం

## రూ.2.25 లక్షలు అందజేసిన ఎమ్మెల్యే

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** రేణిగుంట మండలం, మామండూరు గ్రామంలో ఏనుగులు పంటలను తొక్కి నాశనం చేయడం ద్వారా 16 మంది రైతులు నష్టపోయారు. శుక్రవారం మామండూరు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పంట నష్టపరిహారం కింద 16 మంది రైతులకు రెండు లక్షల, 25 వేల 500 రూపాయలు చెక్కు రూపంలో ఆయన చేతుల మీదుగా వారందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సర్కిల్ అటవీ క్షేత్రాధికారి బి.సుదర్శన్ రెడ్డి, మామండూరు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎస్.గౌస్ కరీమ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ఏపీ. శరవణ కుమార్,జాన్ సామెల్, మామండూరు గ్రామ సర్పంచ్,సిబిఈటి చైర్మన్ కుమార్, సిబిఈటి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జిఎస్‌టి తగ్గింపుతో వినియోగదారులకు ఉపశమనం : ఎమ్మెల్యే


**గూడూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఇఎస్‌టి తగ్గింపుతో వినియోగదారులకు ఉపశమనం పొందారని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని జి.ఎస్ రాయలు కళ్యాణమండపంలో సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్‌లో భాగంగా గ్రాండ్ ఎలక్ట్రానిక్ సేల్ ఎగ్జిబిషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ గూడూరు సర్కిల్ జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. స్థానిక గాంధీ బొమ్మ నుండి ర్యాలీ నిర్వహించి, ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, ఎలక్ట్రానిక్ వస్తువులను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు గతంలో ఎప్పుడూ లేదని, ఈ తగ్గింపు వల్ల ప్రజలు నిత్యం వినియోగించే నిత్యవసర సరుకులు మందులు ధరలు తగ్గాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా దీని గురించి అధికారులు నాయకులు అవగాహన కల్పించాలని వ్యాపారస్తులు కూడా న్యాయబద్ధంగా తమ వ్యాపారాలు కొనసాగించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను వారు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,



సేల్ టాక్స్ ప్రాక్టీషనర్ కోటా సునీల్ కుమార్, సోమిశెట్టి చెంచురామయ్య , గుబ్బ చంద్రశేఖర్, వాయుగండ్ల సుధాకర్, వెంకటసుబ్బయ్య, సురేష్, కొండ భాస్కర్, ప్రసాద్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాపురం జలాశయాన్ని పరిశీలించిన ఎస్ఐ

**కార్వేటి నగరం (మేజర్‌న్యూస్):** మండలంలోని అమ్మపల్లి పంచాయతీలో ఉన్న కృష్ణాపురం జలాశయంలో నీటి మట్టాన్ని, డ్యామ్‌పరిసరాలను నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రమేష్‌నాయక్ శుక్రవారం పరిశీలించారు. అల్లూరు పంచాయతీ పరిధిలో ఉన్న అల్లాగుంట గ్రామంలో సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గోవింద్ స్వామి సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా దర్బార్‌లో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజా దర్బార్ లో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని మున్సిపల్ ఇంజినీర్ వెంకటరామరామిరెడ్డి చెప్పారు. శుక్రవారం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. చిత్తూరు అర్బన్, గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాలకు సంబంధించిన ప్రజలు కార్యక్రమానికి విచ్చేసి తమ సమస్యల పై వినతులు సమర్పించారు. హౌసింగ్, రెవెన్యూ, మున్సిపల్ సంబంధిత సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 24 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహాశీల్దారు ఇబ్రహీం, డీఈ వెంకట రమణ, హౌసింగ్ డీఈ శ్రీధర్, చిత్తూరు నియోజకవర్గ అధ్యక్షురాలు లీలావతి, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి సంక్షేమం

**– సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**
**–2కోట్లతో ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతున్నాయని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. నాయుడుపేటలోని పాత బీడీ కాలనీ నందు బీపీఎస్ అండ్ ఎల్ఆర్ఎస్ ద్వారా సుమారు 2కోట్లతో ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే విజయశ్రీ శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయశ్రీని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లాలు శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి, శిలాఫలకం ఆవిష్కరించి రోడ్డు పనులకు ఎమ్మెల్యే విజయశ్రీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. పూర్తిగా అభివృద్ధి కుంటు పడిన సూళ్లూరుపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఈ క్రమంలో రెండు మున్సిపాలిటీలకు రూ 4 కోట్ల మున్సిపల్ నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. అదేవిధంగా డ్రైనేజీల అభివృద్ధికి మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ నాయుడుపేట మున్సిపాలిటీకి 18 కోట్లు, సూళ్లూరుపేట మున్సిపాలిటీకి 16 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సంక్షేమ పథకాల అమలులో ప్రతిపక్ష నేతలతో చర్చకు ఎక్కడైనా సిద్ధమని సవాల్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అన్నింటిని అమలు చేస్తున్నామని, సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని తెలిపారు. వైసిపి పాలనలో పంచాయతీరాజ్ శాఖ నిర్వీర్యం అయిపోయిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వీర్యమైపోయిన పంచాయితీలకు పూర్వవైభవం తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ .ఫజులుల్లా, మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక, ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, మునిసిపల్ వైస్ చైర్మన్ 786 షేక్. రఫీ,టీడీపీ నాయకులు నెలవల రాజేష్, పసల గంగాప్రసాద్, జయరాం, నసీమ్, అశోక్ , దార్ల రాజేంద్ర, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు బందిలి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు చైర్మన్, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం

**– శుభాకాంక్షలు తెలిపిన – ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బిజెపి నేత కోలా ఆనంద్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాద్దర్ బాషా, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, కోలా ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ కార్యకర్త అయినా ఖాదర్ భాషాకి అరుదైన గౌరవం లభించింది. అతి సామాన్యమైన వ్యక్తికి ఇంతటి పదవి ఇవ్వడంతో హార్షం వ్యక్తం చశారు. నిజాయితీకె బొజ్జల కుటుంబం పెద్దపీట వేస్తారని మరోసారి రుజువు చేసిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. మైనారిటీలను చైర్మన్ గా చేసిన బొజ్జల





కు ప్రత్యేక ధన్యవాదములు ముస్లిం మైనారిటీ సోదరులు తెలిపారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మా నాన్న నుంచి మా కుటుంబానికి అండగా ఉండి టీడీపీ పార్టీకి విధేయుడుగా ఉన్న సీనియర్ కార్యకర్త అతి సామాన్యమైన వ్యక్తి మా కుటుంబ సభ్యుడైనటు వంటి ఖాదర్ భాషా ని చైర్మన్ చూడడం చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేసిన మాతోటి కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు, టౌన్ బ్యాంక్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి బ్యాంకు అభివృద్ధికి పాటుపడి తద్వారా శ్రీ కాళహస్తి ప్రజలకు లబ్ధి చేకూరేలా పనిచేయాలని కోరారు, ఇదే రీతిలో రాబోయే రోజులలో కూడా కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని ప్రతి ఒక్కరిని ఉన్నత స్థాయిలో నిలబెడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– నగర కమిషనర్ నరసింహ ప్రసాద్**


**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నీవా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. గురువారం రాత్రి కురిసిన వర్షానికి నీవా నదిలో నీటిమట్టం పెరగడంతో నగరంలోని వీరభద్ర కాలనీ, తేనెబండ రోడ్డు, రాజు గుడి వీధి, లిల్లీ బ్రిడ్జి, ప్రాంతాల్లో నీవా నది ప్రవాహ పరిస్థితిని కమిషనర్ పరిశీలించారు. వీరభద్ర కాలనీలో నీవా నీటి ప్రవాహం



ఇళ్ళ ముందుకి రావడంతో ప్రజలను అప్రమత్తం చేశారు. అధికారుల ముందస్తు సూచనలను పాటించాలన్నారు. కల్వర్టర్ల వద్ద నీటి ప్రవాహాన్ని దాటే ప్రయత్నాలు చేయవద్దన్నారు. వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున అత్యవసర బృందాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నీవా నది ప్రవహించే కల్వర్టర్ల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహాశీల్దార్ కులశేఖర్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఎంహెచ్వో డా లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ లోకనాథ్, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీ తాతయ్య గుంట గంగమ్మ గుడికి రూ.లక్ష విరాళం

**తిరుపతి, మేజర్ న్యూస్ :** శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ దేవస్థానం కు తిరుపతి తాత నగర్ కు చెందిన జ్యోతి, వాసు నాయుడు దంపతులు శుక్రవారం లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. జ్యోతి, వాసు నాయుడు లు ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆ దంపతులకు అమ్మవారి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థప్రసాదాలను అందజేశారు. జ్యోతి, వాసు నాయుడు దంపతులు ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలను ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, ఈవో జయకుమార్ ల చేతికి చెక్కును అందజేశారు.





## ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన పెళ్లకూరు రెవిన్యూ లోని సర్వే నెంబర్ 12-1 లోని గుంట పోరంబోకు భూమిని అదే గ్రామానికి చెందిన కొంతమంది ఆక్రమిస్తున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేసిన సందర్భంగా మండల తహసీల్దార్ సి. హెచ్ హరికృష్ణ సదరు సమస్య పై విచారణ చేపట్టి సర్వే చేపించి హెచ్చరిక బోర్డులను తహసీల్దార్ ఆదేశాలు మేరకు రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి హెచ్చరిక బోర్డు లను ఏర్పాటు చేశారు. ఎవరైన ఈ ప్రభుత్వ భూమి ఆక్రమణ చేపడితే ఐతే చట్ట పరమైన చర్యలు తీసుకోబడయాతని వారు హెచ్చరించారు. వారి వెంట మండల సర్వేయర్ సుప్రజ ఉన్నారు.

## సహాయక చర్యలు చేపట్టిన మహిళ అధ్యక్షురాలు

**గుడిపాల: మేజర్‌న్యూస్:** మండలంలో గురువారం కురిసిన వర్షానికి గుడిపాల చెరువు నుండి మొరవ పోతుండటంతో గ్రామస్తులు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో టీడీపీ మహిళా అధ్యక్షురాలు లలిత సహాయక చర్యలు చేపట్టారు. గుడిపాల నుండి చిత్తపార వరకు రాకపోకలను దారి మళ్లించి ప్రజలు ఇబ్బంది



పడకుండా సహాయ చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ఇళ్లను పరిశీలించి సహాయ చర్యలు చేపట్టారు. జెసిబి సహాయంతో వంకలో కలుపు మొక్కలను తొలగించి, ప్రజలకు ఇబ్బంది పడకుండా నేటి నిల్వలను తొలగించారు. సహాయక చర్యలు చేపట్టి ప్రమాదాన్ని నివారించారు. గుడిపాల చెరువు మొరవ ఉద్రిగతతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని గ్రహించి వెంటనే మండల మహిళా అధ్యక్షురాలు లలిత పోలీసుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు లలిత కుమారి. పోలీస్ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలించిన ఎస్పీ తుషార్ దూడి



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో త్వరలో రిక్రూట్ కానిస్టేబుళ్లకు శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో, జిల్లా పోలీస్ అధికారి తుషార్ దూడి శుక్రవారం శిక్షణా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సెంటర్‌లోని వివిధ విభాగాలను సమగ్రంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ఎస్పీ మొదట బ్యారక్స్ విభాగాన్ని పరిశీలించారు. రిక్రూట్లు నివసించే గదులు పరిశుభ్రంగా, తగినంత గాలి, వెలుతురు ఉండేలా చూడాలని ఆయన ఆదేశించారు. రిక్రూట్లు ఏ విధమైన అసౌకర్యం అనుభవించకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండాలని స్పష్టం చేశారు.తదుపరి డి.టి.సి. మైదానం ప్రాంతాలు, భవనాల పైభాగాలను పరిశీలించిన ఎస్పీ, ఎక్కడైనా నీటిప్రవాహం లేదా లీకేజీలు ఉన్నాయా అని తనిఖీ చేశారు. రిక్రూట్లు శిక్షణలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశ్యంతో అవసరమైన మరమ్మతులు, కవరింగ్ పనులు వేగవంతం చేయాలని సూచించారు.డైనింగ్ హాల్ పరిశీలనలో ఎస్పీ ఒకేసారి వందలాది మంది భోజనం చేయగల సదుపాయం ఉందో లేదో పరిశీలించి, ఆహారం పరిశుభ్రంగా, పోషకంగా అందించాలంటూ అధికారులను ఆదేశించారు.అలాగే తరగతి గదులను కూడా పరిశీలించిన ఎస్పీ, ట్రైనీలు సౌకర్యవంతంగా విద్యాభ్యాసం కొనసాగించగల వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు.రిక్రూట్ల ఆరోగ్యం దృష్ట్యా వైద్య బృందం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని, ఫస్ట్ ఎయిడ్, అంబులెన్స్ సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. అలాగే శిక్షణా కేంద్రంలో సీసీ కెమెరా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ శివానంద కిషోర్, ఏఆర్ డీఎస్పీ మహబూబ్ భాష, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ మనోహర్, డీటీసీ ఇన్స్పెక్టర్ అమర్నాథ్ రెడ్డి, ఆర్ఐ ఏంటివో చంద్రశేఖర్, డీటీసీ ఆర్ఐ వీరేశ్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






# విశ్వంలో వైజ్ఞానికతకు మూలం ఋగ్వేదమం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** భారతీయ సనాతన ధర్మానికి విశ్వంలో వైజ్ఞానికతకు మూలం ఋగ్వేదమని ఎస్వీయూ ప్రాచిన విద్య ఇతిహాసం పురావస్తు విభాగం రిటైర్డ్ ఆచార్యులు డా.డి.కిరణ్ క్రాంత్ చౌదరి అన్నారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో శుక్రవారం వేదభాష్య విభాగం ఆధ్వర్యంలో ఋగ్వేద రహస్యం అనే అంశంపై విశిష్ట వ్యాఖ్యానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.ముదిగొండ శివప్రసాద్ ఆధ్వర్యంలో ఋగ్వేద రహస్యం అనే అంశంపై ఆయన మాట్లాడారు. డా.డి.కిరణ్ క్రాంత్ చౌదరి మాట్లాడుతూ వేదం మన సంస్కృతంలో లభించిన జ్ఞాననిధి అని, అందులో ఉన్న అనేక విషయాలను ఆధునికతరానికి అందిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. సభాధ్యక్షులు విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొ.కృష్ణమూర్తి మాట్లాడుతూ భారతీయ వైదిక వాంగ్మయంలో ఉన్న వైజ్ఞానిక, సాంకేతికాంశాలని విశ్వవిద్యాలయంలోని పరిశోధనల ద్వారా బయటికి తీస్తూ ఆధునిక తరానికి అందించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ప్రొ.రజినీకాంత్ శుక్ల, సాహిత్య సంస్కృతి డీన్ ప్రొ.సత్యనారాయణాచార్య, వేదవేదంగా డీన్ ప్రొ.కృష్ణేశ్వర ఝా, వేదభాష్య విభాగం అధ్యక్షులు డా.నిరంజన్ మిశ్రా పాల్గొన్నారు.

# భర్తను హత్య చేసిన భార్య, ప్రియుడు అరెస్టు



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పట్టణంలో సంచలనం రేపిన హత్య కేసులో, అక్రమ సంబంధం కారణంగా భర్తను హత్య చేసిన భార్య మరియు ఆమె ప్రియుడిని చిత్తూరు 2 టౌన్ పోలీసులు అరెస్టు చేశారు.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ు చిత్తూరు సంతపేట, దుర్గమ్మగుడి వీధిలో నివసిస్తున్న బి. వెంకటేష్ (మరణించినవాడు) తన రెండవ భార్య తులసి మునియమ్మ ఏ కావ్య ప్రవర్తనపై అనుమానం వ్యక్తం చేశాడు. ఆమెకు ఆర్. సురేష్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉందని తెలిసి, ఈ విషయం పై దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి.ఈ క్రమంలో తులసి మునియమ్మ తన ప్రియుడు సురేష్‌తో కలిసి భర్తను హత్య చేయాలని పన్నాగం పన్నారు. అక్టోబర్ 6న సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో, వెంకటేష్ ఇంట్లో నిద్రిస్తుండగా, ఇద్దరూ కలిసి తాడుతో గొంతు బిగించి హత్య చేశారు. అనంతరం, ఘటనను ఆత్మహత్యలా కనిపించేలా నాటకం ఆడారు.మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు చిత్తూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 142/2025 కింద కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం రిపోర్టు వెలువడిన తర్వాత ఈ కేసును హత్య నేరంగా మార్చారు.జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు, సబ్-డివిజన్ డీఎస్పీ సాయినాథ్ పర్యవేక్షణలో, 2 టౌన్ ఇన్స్పెక్టర్ డి. నెట్టికంఠయ్య, ఎస్ఐ రమేష్ బాబు బృందాలు వేగంగా దర్యాప్తు జరిపి నిందితులైన తులసి మునియమ్మ ఏ కావ్య (22), ఆర్. సురేష్ (23)లను అక్టోబర్ 9న సాయంత్రం 5.40 గంటలకు అరెస్టు చేశారు.నిందితులను నేడు కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు పంపించారు. కేసు దర్యాప్తులో చిత్తూరు టౌన్ పోలీసుల వేగవంతమైన చర్యలను జిల్లా ఎస్పీ తుషార్ దూడి ప్రశంసించారు.

# పేద, మధ్యతరగతి వర్గాలకు జీఎస్టీ తగ్గింపు వరం : విప్ శ్రీకాంత్

## - జీఎస్టీ తగ్గింపు ప్రజలకు ఉపశమనం

**కుప్పం, మేజర్ న్యూస్:** తగ్గిన జీఎస్టీ వలన పేద, మధ్య తరగతి, రైతు వర్గాలకు వరమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు.ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు ప్రయోజనాలు పొందుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా తాజాగా ఆటో డ్రైవర్‌లకు రూ.15వేల ఆర్థిక సాయయాన్ని అందించినట్లు చెప్పారు.కుప్పం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో జీఎస్టీ తగ్గింపు పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ,కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ డైరెక్టర్ వికాస్ మర్మత్,పిఎంకె అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు మేలు కలిగించే చారిత్రాత్మక అడుగు అని అన్నారు.జీఎస్టీ తగ్గింపుతో సాధారణ కుటుంబాలకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందన్నారు.ముఖ్యంగా కూలీలు, రైతులు, చిరు వ్యాపారులు, మధ్యతరగతి ప్రజల జీవన వ్యయాలు తగ్గుతాయని..ఇదే సమయంలో ఉత్పత్తి ఖర్చులు తగ్గడంతో వస్తువుల ధరలు తగ్గి వినియోగదారులకు లాభం చేకూరుతుంది" అని వివరించారు.ఎంపీడీవో కార్యాలయం వద్ద పర్యటిస్తూ దుకాణదారులు, చిరు వ్యాపారులు, రైతులు, మహిళా సంఘాలతో సమావేశమై జీఎస్టీ తగ్గింపుతో కలిగే లాభాలను సులభమైన పద్ధతి లో వివరించారు.ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్ ,కుప్పం మున్సిపల్ చైర్మన్ వి.సెల్వరాజ్,కుప్పం కాడా డైరెక్టర్ రాజకుమార్,టీడీపి మాజీ మార్కెట్ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ , కుప్పం మున్సిపల్ కౌన్సిలర్లు సోము శేఖర్,క్లస్టర్ ఇంచార్జి రవి, మంజునాథ్,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# టోర్నమెంట్‌లో పల్లం విద్యార్థుల ప్రతిభ

**ఏర్పేడు, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ప్రతిభ. కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి సెపక్ తక్రా సబ్ జూనియర్స్ టోర్నమెంట్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లం విద్యార్థిని శిరీష జాతీయ స్థాయికి ఎంపికైనదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి ఆనంద్ తెలియజేశారు. సెపక్ తక్రా ఆటకు సంబంధించి శిరీష కు తిరుపతి నుంచి కోచ్ ని పాఠశాలకు రంపించి ట్రైనింగ్ ఇప్పించడం జరిగిందని తద్వారా శిరీష సెపక్ తక్రా ఆటలో రాణించి పాఠశాలకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావడం సంతోషకరంగా ఉందని ప్రధానోపాధ్యాయలు తెలియజేశారు. జాతీయస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచినటువంటి శిరీష కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంద్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని తద్వారా విద్యా ఉద్యోగ అవకాశాలలో క్రీడాలకు ఉన్నటువంటి మూడు శాతం రిజర్వేషన్లను ఉపయోగించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని తెలియజేశారు. ఆటల పోటీలలో శిరీష ప్రతిభను కనబడడానికి కారణమైనటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీమతి వాణి మరియు సోమశేఖర్ ని ప్రత్యేకంగా అభినందించారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనఖీ

గుడిపాల, మేజర్ న్యూస్: గుడిపాల పోలీస్ స్టేషన్ చిత్తూరు డిఎస్పి సాయినాథ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదుదారుల తో మర్యాదతో మెలగాలని సూచించారు. సమస్యలను ఓపికగా వినాలని రక్షక భటు లకు సూచించారు. స్టేషన్ నందు రికార్డులను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న కేసులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని ఎస్సైకి సూచించడం జరిగింది. రక్షక బటులకు విధి నిర్వహణలో ఓపిక అవసరమని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా చూడాలని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహి స్తుంటే వెంటనే వారిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేయిం చాలని డిఎస్పి తెలిపారు. కార్యక్రమంలో వెస్ట్ సిఐ శ్రీధర్ నాయుడు గుడిపాల ఎస్ఐ రామ్మోహన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పొంచి ఉన్న ప్రమాదం
# కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలో వివిధ చోట్ల విద్యుత్ స్తంభాలు ఓ వైపునకు ఒరిగి కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి.ఎక్కడో మారుమూలన ఉంటే ఎవరికీ కనిపించకపోవచ్చు.. ఎవరూ పట్టించుకోకపోవచ్చు... కానీ అధికారులు,ప్రజలు నిత్యం వచ్చి పోయే గ్రామంలో రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ లైన్‌లో ఇప్పుడే పడిపోతా యా అన్నట్లు ఉన్న ఈ స్తంభాలు విద్యుత్ అధికారులు, సిబ్బంది పనితీరుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.కొన్ని చోట్ల వైర్ల సహాయంతోనే స్తంభాలు ఆగాయా అన్న విధంగా మారాయి. మండల పరిధిలోని వేపూరు పంచాయితీ, వేపూరు గ్రామంలో ప్రధాన రోడ్డుకు ఆనుకొని ఉన్న విద్యుత్ స్తంభం ఏ క్షణమైనా కూలిపోయే విధంగా ఉంది.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు భూమి నానిపోవడంతో ఈ స్తంభాలు ఎప్పుడు కూలిపోయి ఎవరికి ఏ ప్రమాదం వాటిల్లుతుందోనన్న ఆందోళన నెలకొంది.మరోవైపు ఈ విద్యుత్ స్తంభాలు కూలితే స్థానికంగా విద్యుత్ సరఫరాలో తీవ్ర ఇబ్బంది కలుగనుంది. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి గ్రామాల్లో కూలేందుకు సిద్ధంగా ఉన్న స్తంభాలను తొలగించి వాటి స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.వెంటనే మరమ్మత్తులు చేయకపోతే, ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు,స్థానికులు వాపుతున్నారు. ప్రమాదం జరగకముందే అధికారులు వెంటనే స్పందించి, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి,మరొక స్థలంలో స్తంభాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆ మార్గం తిరిగి ప్రారంభించాలి : ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి వెస్ట్ రైల్వే స్టేషన్ సమీపంలో దక్షిణం వైపు మార్గాన్ని తిరిగి ప్రారంభించాలని తిరుపతి ఎంపీ డా. గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. ఆ మార్గం మూసివేత కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందుల గూర్చి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కి లేఖ రాయడంతోపాటు, చరవాణి ద్వారా ఆయనతో చర్చించారు. ఎం.ఆర్.పల్లి, శ్రీనివాసనగర్, పద్మావతి నగర్, ఎస్.వి.నగర్ ప్రాంతాల ప్రజలు ఈ మార్గాన్ని ప్రధానంగా వినియోగిస్తున్నారు. ప్రస్తుతం మార్గం మూసివేత కారణంగా ప్రజలు రెండు కిలోమీటర్ల దూరం తిరిగి ప్రయాణించాల్సి వస్తోందని పేర్కొన్నారు. అంతేకాక, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో భద్రతా కారణాల వల్ల ఉత్తర ద్వారం మూసివేయడం కూడా ప్రజలకు అదనపు ఇబ్బందులను కలిగిస్తోందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం దక్షిణ మార్గాన్ని తిరిగి ప్రారంభించి, 'రోటేటింగ్ గేట్' ఏర్పాటు చేసి నియంత్రిత ప్రవేశం కల్పించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. ఇందుకు అవసరమైన నిధులను తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల ద్వారా అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు.

# నేడు దేవళంపేటకు హెూం మంత్రి రాక

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హెూం శాఖ మంత్రి అనిత వెదురుకుప్పం మండలం దేవలంపేటకు రానున్నారు. అక్టోబర్ రెండున దేవళంపేటలోని అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన ఘటనపై హెూమంత్రి అనిత శనివారం పర్యటించనున్నారు. దేవలంపేట గ్రామానికి చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన ఘటనపై ఆరా తీయనున్నారు. హెూం మంత్రి అనితాతో పాటు మడకశిర శాసనసభ్యులు రాజు, ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ లు రానున్నారు. హెూం మంత్రి పర్యటన మండలంలో ఖరారు కావడంతో పోలీసులు పగడ్బందీ ఏర్పాట్లను చేపట్టారు.

# మున్సిపల్ కమిషనర్‌కు అభినందన



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్థాయిలో కుప్పం మున్సిపాల్టీకి స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర అవార్డు రావడంతో కుప్పం తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావును అభినందించారు.శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కడ అడ్వైజర్ ఎస్ రాజ్ కుమార్,రెస్కో చైర్మన్ వీజీ ప్రతాప్ కుమార్, మున్సిపల్ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, ఎక్స్ ఏఎంసీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ కమిషనర్ ను కలిసి దుశ్శాలువతో సత్కరించారు.మున్సిపాల్టీ అన్ని రంగాల్లో సర్వతో ముఖాభివృద్ధి చెందడం ముఖ్యంగా పారిశు ద్యం అంటువ్యాధుల నిర్మూలన, తాగునీటి సరఫరా, మౌళిక సదుపాయాల కల్పన వంటి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని కార్యక్రమాలు సమర్ధవంతంగా ప్రజలకు చేరువ చేస్తూ కమిషనర్ చేసిన కృషి వల్లనే ఈ అవార్డు లభించింది.కుప్పం మున్సిపాల్టీకి గతంలో అవార్డులు రావడం మళ్ళీ మరోసారి స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర అవార్డు రావడం ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం సంతోషదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కడ అడ్వైజర్ ఎస్ రాజ్ కుమార్,రెస్కో చైర్మన్ వీజీ ప్రతాప్ కుమార్, మున్సిపల్ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, ఎక్స్ ఏఎంసీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలోఅన్నమయ్య జిల్లా కెరీర్ గైడెన్స్, మెంటల్ హెల్త్ కౌన్సిలర్ మణికంఠ కామాటం విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పైఅవగాహన కార్యక్రమాన్ని రామసముద్రం మండలం కెసి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక సర్టిఫికేట్ లు మెడల్స్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల ద్వారా అందించారు.

# విసి దంపతులకు వేద ఆశీర్వాదం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎస్వీ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ తాత నర్సింగరావుకు ఘనంగా వేద ఆశీర్వాదం లభించింది. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు చేపట్టేందుకు విచ్చేసిన తాత నర్సింగరావు దంపతులకు ఇంజనీర్ తాండవ కృష్ణ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం యూనివర్సిటీలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న విసి తాత నర్సింగరావు దంపతులకు ఆలయ వేద పండితులు వేద ఆశీర్వాదం చేసి శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. ముందుగా యూనివర్సిటీలోకి విచ్చేసిన వారికి ఇంజనీర్ తాండవ కృష్ణ ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేద ఆశీర్వాదం అందించారు. తర్వాత నేరుగా ఆయన కార్యాలయానికి చేరుకుని యూనివర్సిటీ విసిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు సిబ్బంది పుష్పగుచ్చాలతో స్వాగతం పలికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ చంద్రయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతిని బాలాజీ రైల్వే డివిజనుగా ప్రకటించాలి

## -ప్రభుత్వాలకు కుప్పాల గిరిధర్ కుమార్ విజ్ఞప్తి




**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతిని బాలాజీ రైల్వే డివిజన్ గా ప్రకటించాలని బాలాజీ డివిజన్ రైల్వే సాధన కమిటీ కన్వీనర్ పుప్పాల గిరిధర్ కుమార్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత 30 ఏళ్లుగా సంబంధిత అధికారులకు, నాయకులకు,అదేవిధంగా అనేక పర్యాయాలు మీడియా ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. ప్రస్తుత కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైల్వేలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని స్టేషన్ లను ఆధునికరణ చేస్తూ,కొత్త రైల్వే ప్రాజెక్టులు,డంబ్లింగ్ పనులు,హై స్పీడ్ రైల్లను ప్రవేశ పెడుతూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందన్నారు.విశాఖపట్నంను రైల్వే జోన్ గా ప్రకటించారు.దేశంలో అత్యధిక ఆదాయం సమకూరుస్తున్న రైల్వేస్టేషన్లలో తిరుపతి కూడా ఒకటన్నారు.ఏడాదిలో సుమారు 250 కోట్ల రూపాయలు తిరుపతి స్టేషన్ ద్వారా ఆదాయం వస్తుంది.నిత్యం తిరుపతి రైల్వే స్టేషన్ నుంచి 90 పైగా రైళ్లు నడుస్తున్నాయని,తద్వారా సుమారు లక్ష మందికి పైగా ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని తెలిపారు.ప్రస్తుత తరుణంలో తిరుపతి డివిజన్ ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.తిరుపతి డివిజన్ రావడం ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు.ఈ ప్రాంతంలో మెండుగా ఉన్నటువంటి వాణిజ్య సముదాయం యొక్క ఎగుమతులు దిగుమతులకు గూడ్స్ రైళ్ల ద్వారా వ్యాపార సౌలభ్యం మెరుగుపరుచుటకు డివిజన్ అవసరం ఎంతైనా ఉందన్నారు.డివిజన్ అందుబాటులోకి తేవడం ద్వారా మరిన్ని రైళ్లు తిరుపతి మీదుగా దేశంలోని ప్రధాన నగరాలకు వెళ్లడానికి ప్రజలకు మరింత ప్రయాణ సౌకర్యం కలుగుతుందన్నారు.ఈ విషయంపై సమగ్రంగా చర్చించేందుకు ఈనెల 12వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు తుడా కార్యాలయం పక్కనున్న కచ్ఛపి ఆడిటోరియం నందు నగరానికి చెందిన మేధావులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.సమావేశంలో తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మన్ ఎం. వేణుగోపాల్ రెడ్డి,బి.శ్రీధర్ బాబు, ఆర్టీసీ యూనియన్ నాయకుడు శ్రీధర్, తిరుపతి ఫిలిం సొసైటీ అధ్యక్షుడు వైయస్.బాబు,నీలాద్రి, లోకనాథం పాల్గొన్నారు.

# సూళ్ళురుపేట గ్యాంగ్ రేప్ కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేసి, ముద్దాయిలకు కఠిన శిక్షలు పడేలా సమగ్రంగా దర్యాప్తు నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "మహిళలు చిన్నారులపై అత్యాచారం, వేధింపులకు పాల్పడితే తప్పనిసరిగా కఠిన శిక్షలు ఎదుర్కో వాల్సిందే. బాధితులకు న్యాయం జరిగే వరకు పోలీసులు కట్టుబడి ఉన్నారు" అని హెచ్చరించారు. సూళ్ళురుపేట రైల్వే స్టేషన్ వద్ద జరిగిన దారుణ గ్యాంగ్ రేప్ కేసులో శుక్రవారం గౌరవ 8వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, నెల్లూరు వారు ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు, అలాగే నగదు దోపిడీకి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.2,000 జరిమానా విధించారు. శిక్షపడినవారు సూళ్ళురుపేట టౌన్ బొగ్గుల కాలనీ తిరువళ్లూరు నవీన్ కుమార్ ఏ నవీన్, ఏ లొడ్డ రాజా, సూళ్ళురుపేట టౌన్ సాయినగర్‌కు చెందిన గణేష్. ఈ కేసులో శిక్షలు పడేలా కృషి చేసిన సూళ్ళురుపేట పోలీసులు, దర్యాప్తు బృందం, ప్రాసిక్యూషన్ విభాగం అందరికీ జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.

# ఇంటర్ పరీక్షల ఫీజు గుడువు పొడిగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి ఫీజు చెల్లించాల్సిన గుడువును ఇంటర్ విద్యామండలి ఈనెల 22 వరకు పొడిగించింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులను విడుదల చేసింది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు ఆర్ ఐ ఓ ఒక ప్రకటనలో సమాచారం అందించారు. అలాగే రూ. 1000ల అపరాధరుసుముతో ఈనెల 30వ తేదీవరకు విద్యార్థులు చెల్లించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించి సంబంధించిన గడువులోపు పరీక్షల ఫీజును చెల్లించాలని ఆయన తెలిపారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం



**పలమనేరు మేజర్ న్యూస్:** రేపు 11.10.2025 రెండో శనివారము కావున 220 కె వి ఏ పలమనేరు విద్యుత్ సబ్ స్టేషను నందు 33కేవీ సబ్ స్టేషన్ లో మరమ్మతులు కారణంగా పలమనేరు అర్బన్, పలమనేరు రూరల్, గంగవరం, వి.కోట, బైరెడ్డిపల్లి మండలంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ అంతరాయము ఉండును కావున ప్రజలు, విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా ఏ డి ఈ జీవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వ్యభిచార గృహంపై పోలీసులు దాడి

## - ముగ్గురు మహిళలు, ముగ్గురు విటులను అదుపులోకి తీసుకొన్న పోలీసులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మావతి నగర్ లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు అందిన సమాచారం తోగురువారం వ్యభిచార గృహంపై పోలీసులు దాడిచేశారు,జ్యోతి అనే మహిళ బయట నుండి మహిళలను తీసుకొచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ,పట్టుబడ్డ ముగ్గురు మహిళలను హెూం కు తరలింపు చేశారు,ఈ వ్యవహారం నిర్వహిస్తున్న ఆర్గనైజర్ జ్యోతి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ముగ్గురు విటులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ వెల్లడించారు.

# కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ సదస్సు



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు ఘనంగా నిర్వహించారు. (ఆటోనమస్) లో "స్మార్ట్ సిస్టమ్స్ ఫర్ సస్టైన బుల్ డెవలప్మెంట్ యూజింగ్ అడ్వాన్స్డ్ కంప్యూటేషన్ టెక్నిక్స్" ఇన్నోవే అనే అంశంపై 1వ అంతర్జాతీయ సదస్సు (ఐసిఎస్ఎస్ఏ 2025) శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సు అక్టోబర్ 10, 11 తేదీలలో సర్ సి.వి.రమణ ఆడిటోరియం ఏపీజే అబ్దుల్ కలాం బ్లాక్ లో నిర్వహించబడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏకలవ్య ఇన్నోవేటివ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సదస్సులో ప్రముఖ పరిశోధకులు, శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల అధినేత చైర్మన్ డా. బి. సి. నాగరాజ్, వైస్ చైర్మన్ డా. ఎన్. సునీల్ రాజ్, ప్రిన్సిపాల్ డా. ఎస్. సుధాకర్ బాబు , సెక్రటరీ ఎన్. సాగర్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్. బాస్కరన్, ఆం, డి డైరెక్టర్, ఈసీఈ విభాగాధిపతి డా. జి.ఎన్. కొడండరామయ్య, ఈఈఈ విభాగాధిపతి డా. వి. శేఖర్, సిఎస్ఈ విభాగాధిపతి మరియు కో-కన్వీనర్ డా. కె. లోగేష్, ఈసీఈ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ మరియు కో-కన్వీనర్ డా. పి. అజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐ ఇఇఇ కంప్యూటర్ సొసైటీ హైదరాబాద్ ట్రెజరర్ డా. కడియాల రమణ ప్రత్యేక అతిథిగా హాజరై, సాంకేతిక పరిజ్ఞానం సస్టైనబుల్ డెవలప్‌మెంట్‌లో ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందో వివరించారు.సదస్సులో విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు పాల్గొని, సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధిపై ఆలోచనలు పంచుకున్నారు.సదస్సు ద్వారా ఆధునిక కంప్యూటేషనల్ టెక్నిక్స్‌ను ఉపయోగించి సుస్థిర అభివృద్ధి సాధనలో వినూత్న పరిశోధనలకు మార్గం సుగమం అవుతుందని నిర్వాహకులు తెలిపారు.

# ముక్కంటి ఆలయ పాలకమండలి సభ్యుల జాబితా విడుదల



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలకమండలి సభ్యుల జాబితాను ప్రభుత్వ ఎక్స్ అఫీషియో కార్యదర్శి డాక్టర్ ఎం హరి జవహర్లాల్ శు క్రవారం విడుదల చేశారు. 17 మంది సభ్యులతో విడుదలైన ఈ జాబితాలో కొట్టే సాయి ప్రసాద్, బేల స్రవంతి, సి లక్ష్మీనారాయణ, డి లక్ష్మమ్మ, జి గోపీనాథ్, కె కుసుమ కుమారి, కె.రజని, కె.నాగరాజు, పి.హేమావతి, కె.విజయమ్మ, ఆర్.కౌసల్యమ్మ, డి.రాఘవయ్య, పి.మురళి, వి.గురప్పశెట్టి, కె.వైశాలి, ప్రకాష్ రెడ్డి, కె.సావిత్రి ల పేర్లను ఈ జాబితాలో పేర్కొన్నారు.

## శ్రీజ పాలమిత్రులకు మిక్సీల పంపిణీ



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా, పాకాల మండలం పోలిరెడ్డిగారిపల్లి శ్రీజ బి ఎమ్ సి పరిధిలోని శుక్రవారం శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉన్న పాలమిత్రులకు దీపావళి కానుకగా మిక్సీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాకాల మండల స్థాయి మేనేజర్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీజ ఆర్గనైజేషన్ తమ పాలమిత్రుల సంక్షేమం కోసం ప్రత్యేక బహుమతులను అందజేస్తుందని ఈ సంవత్సరం కూడా మిక్సీలను అందజేయడం జరుగుతోందని తెలిపారు. అలాగే శ్రీజ డైరీలో సభ్యత్వం పొందడం ద్వారా పాలసభ్యులకు, పాలమిత్రులకు భవిష్యత్తులో లభించే ప్రయోజనాలను వివరించారు. శ్రీజ పశువైద్య నిపుణులు డాక్టర్ నరేంద్ర గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పశువులలో ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న వ్యాధులు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు తెలియజేశారు. అంతేకాకుండా శ్రీజ పిఐబి అధికారి నిరోషా మాట్లాడుతూ జైకా సంస్థ సపోర్ట్ తో శ్రీజ సంస్థ గ్రామ, మండల స్థాయిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పాలమిత్రులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం దీపావళి కానుకగా పాలమిత్రులకు మిక్సీలు, సాప్ కిట్లు, క్యారీ బ్యాగ్లు పంపిణీ చేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో పాలమిత్రులతో పాటు సూపర్వైజర్ మోతీ సాగర్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్మీనిపాడు, కర్రబల్లవోలు, వజ్జవారిపాలెం సబ్ స్టేషన్ల పరిధిలో నీ గ్రామాలకు శనివారం నాడు మరమ్మత్తులు కారణంగా ఉదయం9 గంటల నుంచి01:00 ( ఒంటి గంట వరకు) విద్యుత్ నిలిపివేయబడుతుందని ఓజిలి విద్యుత్ శాఖ ఏఈ అనిల్ కుమార్ శుక్రవారం నాడు ఓ ప్రకటనలో తెలియజేశారు. దీనిని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన తెలియజేశారు.

## టపాసుల దుకాణదారులతో సమావేశం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని భగత్ సింగ్ కాలనీ వద్ద గల అగ్నిమాపక శాఖ కార్యాలయం నందు శుక్రవారంతాత్కాలిక టపాకాయల దుకానుదారులతో, దుకాణాల ఏర్పాటుకు ముందస్తు జాగ్రత్తలపై ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ అగ్ని ప్రమాదం లాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా దుకాణ దారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. దుకాణాలు నిర్వహించే ప్రదేశంలో నీరు, ఇసుక నిల్వ ఉంచాలని ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు అగ్నిమాపక సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. సమావేశంలో తాత్కాలిక టపాకాయ దుకాణాల యజమానులు,అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా శుక్రవారం పూజ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చవట గుంట శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో శుక్రవారం పూజ అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. శుక్రవారం పూజకు పేట కాంతమ్మ, పి ఆర్ శివ శంకర్ రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఉభయదారులకు ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణారెడ్డి ఆలయ మర్యాదలతో సత్కరించారు.

## చురుకుగా 4 విజన్ 2047 కార్యక్రమంలో ప్రతి రాజు

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలం శెట్టిపేట పంచాయితీ ఎర్రగానిపల్లి గ్రామం నందు 4 విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా పతిరాజు (లక్ష్మణ్ రాజు)ఆధ్వర్యంలో టీం విజిట్ చేయడం జరిగింది. మొదటి విడత భాగంలో ఇళ్లకు మొల్డింగు ,ప్లాస్టింగ్ పూర్తిస్థాయిలో చేయడం జరిగింది. ఇదివరకు నీటి సదుపాయం, కరెంటు సదుపాయం కల్పించడం జరిగింది.అంతేకాకుండా మధ్యంతరంగా ఆగిపోయిన యానాది ఇళ్లకు దీపావళి రోజు నాటికి మూడు ఇళ్లకు సంబంధించిన నిత్యవసర వస్తువులు , గృహోపకర వస్తువులు , గృహప్రవేశం నాటికి పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుంది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఇక్కడ ఉన్నటువంటి ఇండ్లకు రోడ్ల నిర్మాణం కూడా పతిరాజ (లక్ష్మణ్ రాజు) ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలపడం జరిగింది.



## ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాధవ్ నగర్ లో కుటుంబ సమస్యలతో మృతుడు కృష్ణ (29 )ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసు విచారణలో తెలిసింది. ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడం తో పోలీసుల సమక్షంలో తలుపులు బద్దలు కొట్టి మృతదేహాన్ని క్రిందకు దింపడం జరిగింది. మృతుడు తల్లి ఈశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు అలిపిరి ఎస్ఐ లోకేష్ కుమార్ తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి దివ్య ఆశీస్సులు ఉండాలి

**- టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ బిరుదాల భాస్కర్ రెడ్డి**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రిగా 15ఏళ్ల పూర్తి చేసుకున్నారు. ఈ శుభ సందర్భంగా చంద్రబాబు నాయుడు కి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ తుమ్మల గుంట ఓం శ్రీశక్తి చాముండేశ్వరి దేవి ఆలయం వ్యవస్థాపక ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి తెలిపారు. 1995 సెప్టెంబర్ 1న తొలిసారి సీఎం పదవిని చేపట్టారు. అప్పటి నుంచి ఆయన మూడు సార్లు ఓడిపోయారు. మూడు సార్లు గెలిచారు. పదిహేనేళ్ల పాటు సీఎం పదవిలో ఉన్నారు. మిగతా కాలం అంతా ప్రతిపక్ష నేతగా ఉన్నారు. దక్షిణాదిలో ఏపీ వంటి రాష్ట్రాల్లో ఓ రాజకీయ నేత ముఖ్యమంత్రిగా పదిహేనేళ్ల పాటు పని చేయడం అంటే అసాధారణం అది కేవలం ఒక చంద్రబాబు నాయుడుకి మాత్రం సాధ్యమని ప్రపంచమంతా అభిమానించే ఏకైక నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఓం శ్రీ శక్తి శాముండేశ్వరి దేవి అమ్మవారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన తెలిపారు.

## ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో జిఎస్టి కీలక పాత్ర

**- వ్యవసాయ శాఖ ఏడి శివకుమార్**

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) కీలక పాత్ర పోషిస్తుంది వ్యవసాయ శాఖ ఏడి శివకుమార్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్ అనే అంశం పై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పుంగనూరు అగ్రికల్చర్ ఏడి, ఎంపీడీఓ బాలాజీ, కమర్షియల్ టాక్స్ అధికారులు హేమంత్ కుమార్, రవీంద్ర, సుబ్రహ్మణ్యం ప్రారంభించి, పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఏడి మాట్లాడుతూ మన దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో వస్తు సేవల పన్ను కీలక పాత్ర పోషిస్తుందన్నారు."ఒకే దేశం – ఒకే పన్ను" అనే నినాదంతో ప్రారంభమైన ఈ వ్యవస్థ, పన్నుల విధానాన్ని సరళీకృతం చేసిందని, మనం మాట్లాడుకునే సూపర్ జీఎస్టీ – సూపర్ తగ్గింపు అనేది, జీఎస్టీని ప్రజలకు మరింత చేరువ చేయడంలో, దాని ప్రయోజనాలను వివరించడంలో, వ్యాపారస్తులకు మరింత సులభతరం చేయడంలో భాగమని తెలిపారు. ఎంపీడీఓ మాట్లాడుతూ జీఎస్టీ రిటర్న్స్ ఫైల్ చేయడంలో, ఇ-వే బిల్లు విధానంలో ఉన్న సరళతను ప్రజలకు, వ్యాపారులకు వివరించడం. జీఎస్టీకి సంబంధించి వ్యాపారులలో ఉన్న చిన్న చిన్న సందేహాలను, అపోహాలను తక్షణమే నివృత్తి చేయడం,?తగ్గింపు ప్రయోజనాలను వివరిస్తారన్నారు. జీఎస్టీ అధికారులు మాట్లాడుతూ ?కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని వస్తువులు, సేవలపై జీఎస్టీ రేట్లను తగ్గించినప్పుడు, ఆ తగ్గింపు ప్రయోజనాన్ని వ్యాపారులు తప్పనిసరిగా వినియోగదారులకు అందించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ శారదా దేవి, అగ్రికల్చర్ ఆఫీసర్ హేమలత, వెలుగు ఏపీఎం నీరజ పాల్గొన్నారు.



## మంగాపురం కనకదుర్గమ్మ ఆలయంలో అన్నదానం ప్రారంభం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాస మంగాపురం లో వెలిసిన కనకదుర్గమ్మ (వస్కోటు ఎల్లమ్మ) ఆలయంలో శ్రీనివాసమంగాపురం గ్రామస్తులు అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. శుక్రవారం అమ్మవారికి అర్చనలు అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారి ఎదుట కనకదుర్గమ్మకు జే అంటూ నినాదాలు చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఎదుట నైవేద్యం సమర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీవారి భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రతి శుక్రవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. దాతల సైతం సహకరించాలని వారు కోరారు. పురాతన అమ్మవారి ఆలయంలో గ్రామస్తులు పూజలు నిర్వహించుకునేందుకు ప్రతి శుక్రవారం పెద్ద ఎత్తున రావాలని వారు కోరారు. అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులు వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామస్తులు రాజారాయల్, వేణుగోపాల్ రెడ్డి, కుమార్, సుబ్రహ్మణ్యం, పూల సురేష్, ఎం శ్రీనివాస్, మహేష్, నిరంజన్, బాబి తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెటర్నరీలో ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ లోని పశువైద్య కళాశాలలో శనివారం ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన కార్యక్రమం నిర్వహించినట్లు విసి జెవి రమణ ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగునున్న ఈ కార్యక్రమానికి ప్రధాన నరేంద్రమోడి ఢిల్లీ నుంచి రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలియజేశారు. వ్యవసాయ అభివృద్ధి ధ్యేయంగా రైతుల సంక్షేమం, రైతుల ఆదాయ మార్గాలను పెంపొందించే పలు అంశాలపై ప్రధాని ప్రసంగించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న కృషి విజ్ఞాన కేంద్రాలు, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ఐ.సి.ఏ.ఆర్ సంస్థలు, పి.యం కిసాన్ సమృద్ధి కేంద్రాలు, శాస్త్రవేత్త నిపుణులు, అధికారులు సంబంధిత సిబ్బంది, రైతులు పాల్గొంటారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రాంగణ ఎంపికల్లో సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గొల్లపల్లి సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన ప్రాంగణ ఎంపికలలో విద్యార్థులు ప్రతిభతో ఉద్యోగాలు సాధించారని కళాశాల సెక్రటరీ వై.ఆనంద్ రెడ్డి తెలిపారు. బెంగళూరుకు చెందిన ఎకో బ్రెయిన్స్ టెక్నాలజీస్ సంస్థ ప్రతినిధులు కళాశాల విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ వై.ఆనంద్ రెడ్డి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజశేఖర్, ప్లేస్మెంట్ డైరెక్టర్ స్వామినాథ, టీపీఓ భాస్కర్ అభినందించారు.

## ఎట్టకేలకు విడుదలైన పీజీ ఫలితాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పరిధిలో గత ఏడాది డిసెంబర్లో జరిగిన ఎంఏ, ఎమ్మెస్సీ మూడవ సెమిస్టర్ ఫలితాలు ఎట్టకేలకు శుక్రవారం అధికారులు విడుదల చేశారు. ఏపీ ఆర్సెట్ నోటిఫికేషన్ ఈనెల 7వ తేదీ విడుదలైన నేపథ్యంలో పీజీ ఫలితాలు సుమారు 10నెలలు గడుస్తున్నా విడుదల కాకపోవడంతో విద్యార్థులు పీహెచ్ డి కి ప్రవేశాలకు దూరమవుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థులకు శాపం మారింది. వర్సిటీ అధికారులు స్పందించి ఆగమేఘాల మీద పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. దీంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రజా ఫిర్యాదుల పునః పరిశీలించిన నగిరి ఆర్టీఓ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** తాసిల్దార్ కార్యాలయానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల సమస్యలపై కార్వేటినగరం తాసిల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నగిరి ఆర్డీవో అనుపమ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పరిష్కరించబడిందితృప్తికరంగా లేని అర్జీలపై మళ్లీ పున విచారణ చేపట్టాలన్నారు. స్వయంగా ఫిర్యాదు పురోగతిపై ఆరా తీశారు. 28 ప్రజా ఫిర్యాదు గాను 14 మంది హాజరయ్యారని. హాజరైన వారి సమస్యల ఫిర్యాదులపై విచారణ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు, డిప్యూటీ తాసిల్దార్ లోకేష్ యాదవ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి అత్యంత బాధ్యతాయుతమైనది: కలెక్టర్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ వృత్తి అత్యంత బాధ్యతాయుతమైనదని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. శుక్రవారం మెగా డిఎస్సి 2025లో ఎంపికైన ఉపాధ్యాయులకు ఆర్కే ఇంటర్నేషనల్ స్కూల్ చిత్తూరు నందు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో చిత్తూరు కలెక్టర్ సుమిత్‌కుమార్ పాల్గొని శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు తగిన సూచనలు సలహాలు అందిస్తూ ఉపాధ్యాయ ఉద్యోగం పొందడానికి మీరు ఎంత కృషి చేసారో అదే తీవ్రతను పాఠశాలల్లో భావి భారత పౌరులను తయారు చేయడంలో కూడా చూపించాలని,ఎక్కడ అవినీతికి తావు లేకుండా ఉపాధ్యాయ ఉద్యోగంలో కొనసాగాలని ఉద్యోగంలో చేరేటప్పుడు ఉన్న ఉత్సాహం కొన్ని రోజుల తర్వాత తగ్గిపోకుండా సర్వీస్ చివరి కంట ఇదే ఉత్సాహాన్ని కొనసాగించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని తెలియజేయడమైనది ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివేటటువంటి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీపైన ఉన్నదని ఎంపికైన ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకటరమణ, వెన్యూ ఇంచార్జ్ ఇందిరా, కోర్స్ డైరెక్టర్ నాగేశ్వరరావుగారు ఏడి సుకుమార్, ఓవరాల్ ఇంచార్జి సుభాషిణి, ఏఎస్ఓ చాంద్‌బాషా, కోర్స్ కోఆర్డినేటర్ బాల చైతన్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన వీసీకి వర్సిటీ ఘన సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ వీసీగా బాధ్యతలు చేపట్టి నూతన వీసీ తాతానర్సింగరావుకు బోధనేతర సిబ్బంది. ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వర్సిటీకి విచ్చేసిన ఆయనకు నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు శ్రీధర్, సుబ్రమణ్యం పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఉద్యోగుల సమస్యలను వీసీకి విన్నవించారు. అలాగే వర్సిటీ హాస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బ్రహ్మానందరెడ్డి, షణ్ముగం, సభ్యులు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.





## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు చేరవేసిన శక్తిటీం

**తిరుపతి జిల్లా శక్తి టీమ్ తమ అప్రమత్తత, సేవా భావం, మానవతా దృక్పథాన్ని నిరూపించారు**

**తిరుపతి బ్యూరో,మేజర్‌న్యూస్:** గత నెల 27న తిరుపతిలో తప్పిపోయిన చిన్న బాలుడు చింటూను శక్తిటీమ్ సిబ్బంది గుర్తించి, వెంటనే తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.బాలుడి భద్రత దృష్ట్యా, టీమ్ సభ్యులు వెంటనే చైల్డ్‌లైన్ అధికారులను సంప్రదించి, వారి ఆదేశాల మేరకు శిశు గృహంలో చేర్పించారు. తరువాత, శుక్రవారం బాలుడి తండ్రి సుధాకర్ ఏ రవి గుడివేముల, నంద్యాల జిల్లా, మహిళా పోలీస్ స్టేషన్‌కి వచ్చి తన కుమారుడని తెలియజేశారు. దీని వెంటనే మహిళా పోలీస్ స్టేషన్ వారి మార్గదర్శకత్వంలో, శక్తి టీమ్ సిబ్బంది సుధాకర్‌ని వారి ముందు హాజరుపరిచారు. వారు సమగ్ర విచారణ జరిపి, చట్టబద్ధంగా నిర్ధారణ చేసిన తరువాత, శక్తి టీమ్ సిబ్బంది బాలుడిని శిశు గృహం నుండి తీసుకువచ్చి ఆధ్వర్యంలో తండ్రి చేతికి అప్పగించారు. తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు అభినందనలు, మహిళా పోలీసులు చూపిన మానవతా విలువలు, చట్టపరమైన అవగాహన, సమాజ సేవాతపన పోలీసు శాఖకు గర్వకారణం. శక్తి టీమ్ చేసిన ఈ సేవ నిజమైన పోలీసింగ్‌కు నిదర్శనం. మహిళా పోలీసులు సమాజంలో భద్రతా కవచంలా నిలబడాలన్నారు. జిల్లా ఎస్పీ మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి శ్రీలత, సిఐ తమీమ్ అహ్మద్ ని శక్తి టీమ్ సిబ్బందిని అభినందిస్తూ, ఇలాంటి సేవలు ప్రజలకు పోలీసులపై నమ్మకాన్ని మరింత పెంచుతాయన్నారు.

# నీవా నది పరివాహక ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించండి

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నగరంలో భారీ వర్షాల నేపథ్యంలో నీవానది పరివాహక ప్రాంతాల్లో ప్రజల ఇబ్బందులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నగర పాలక, రెవెన్యూ, పోలీసు అధికారులను, తెలుగు దేశం పార్టీ నేతలకు సూచించారు. గురువారం రాత్రి భారీ వర్షం కురవడంతో శుక్రవారం వేకువ జాము నుంచి నీవా నదిలో నీటిమట్టం పెరిగింది. ఈ పరిస్థితుల్లో పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి వారికి సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో నీవానది పరివాహక ప్రాంతాల్లో ప్రజలకు అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నగరకమిషనర్ పి.నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా.లోకేష్, తహశీల్దారు కులశేఖర్, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్ రెడ్డి, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, కార్యదర్శి పచ్చయ్యప్ప, నాయకులు నగరంలోని వీరభద్ర కాలనీ, రాజువీధి, తేనబండరోడ్డు ప్రాంతాల్లో పర్యటించారు. కల్వర్టర్ల వద్ద నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. నీటితో నిండిన ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు.






**జనం కోసమే సూర్య**

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116


# 12న రాజయ్యపేటకు రామచంద్రయాదవ్

- రామచంద్రయాదవ్ పర్యటనకు హైకోర్టు అనుమతి
- మత్స్యకారులు, రైతులు, గ్రామస్తులతో సమావేశం కానున్న రామచంద్రయాదవ్
- ఈనెల 5న రాజయ్యపేటకు వెళ్తున్న రామచంద్రయాదవ్‌ను రాజమండ్రి హోటల్‌లో అడ్డుకున్న పోలీసులు
- త్వరలో రాజయ్యపేటకు వస్తానని రామచంద్రయాదవ్ ప్రకటన
- మాట ఇచ్చిన వారం రోజుల్లోనే హైకోర్టు అనుమతితో రాజయ్యపేటకు రామచంద్రయాదవ్




**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ పర్యటనకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో మత్స్యకారులు, రైతులు, గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం రామచంద్రయాదవ్ ఈనెల 12న రాజయ్యపేటలోపర్యటించబోతున్నారు. ఈనెల 5న రాజయ్యపేట పర్యటనకు వెళుతున్న రామచంద్రయాదవ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. ఆయన రాజమండ్రిలో బసచేసిన హోటల్ వద్దకు పోలీసులు చేరుకొని నానా హంగామా చేశారు. హోటల్‌గదిలో నుంచి బయటికి రానీయకుండా అడ్డుకుని ప్రయత్నం చేశారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని గౌరవించి రాజయ్యపేట పర్యటనను వాయిదా వేసుకున్నారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో హైకోర్టు అనుమతితో రాజయ్యపేటకు వస్తానని అదేరోజు ప్రకటించారు. ఆయన ఇచ్చిన మాట ప్రకారం వారం రోజుల్లో హైకోర్టు అనుమతితో రాజయ్యపేటలో పర్యటించబోతున్నారు. రామచంద్రయాదవ్ రాక కోసం మత్స్యకారులు, రైతులు, గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. 12న ఆయన రాజయ్యపేటకు చేరుకొని బాధితులతో సమావేశమవుతారు. బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీ వ్యతిరేక ఉద్యమంలో ఆయన పాల్గొంటారు. రామచంద్రయాదవ్ పర్యటనకు బిసివై పార్టీ శ్రేణులు ఏర్పాట్లను షురూ చేశారు.


**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు
సూళ్లూరుపేట నియోజకవర్గం :
1.నాయుడుపేట

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## ఘనంగా మోహన్ మంత్ర కార్యక్రమాని ప్రారంభించిన ఎంబియు ప్రో ఛాన్సలర్ మంచు విష్ణు

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** మండలంలోని మోహన్ బాబు యూనివర్సిటీలో ఘనంగా మోహన మంత్ర టెక్నో ఫెస్ట్ జరిగింది. ముఖ్య అతిథిగా ఎంబియూ ప్రో ఛాన్సలర్ మంచు విష్ణు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంచి విష్ణు మాట్లాడుతూ ప్రతి ప్రతి సంవత్సరం దేశంలోని వివిధ యూనివర్సిటీల నుంచి వేల మంది విద్యార్థులు పాల్గొనే కార్యక్రమం మోహన మంత్ర అన్నారు. 2025 టెక్నో ఫెస్ట్ కు 40 వేలు మంది విద్యార్థులు పాల్గొన్నారన్న మంచు విష్ణు వెల్లడించారు. పండుగ వాతావరణంలో ఈ టెక్నో ఫెస్ట్ జరుగుతుందని, ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించి మోహన్ మంత్రను విజయవంతం చేయాలన్నారు. మోహన్ బాబు యూనివర్సిటీలో నాకు ఎంత హక్కు ఉంటుందో.. విద్యార్థులకు, సిబ్బందికి అంతే హక్కు ఉంటుందన్నారు. భారతదేశంలోనే అతిపెద్ద టెక్నో ఫెస్ట్ మోహన మంత్ర అని, గత పది సంవత్సరాలుగా ఈ మోహన్ మంత్ర సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయని ఆయన వెల్లడించారు. అనంతరం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.స్టూడెంట్ కల్చరల్ ప్రోగ్రాం మోహన్ మంత్ర ప్రతి సంవత్సరం ఘనంగా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ కళాశాలలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. మోహన్ మంత్ర కార్యక్రమం విజయవంతంగా జరగడం పట్ల మంచి విష్ణు ఆనందం వ్యక్తం చేశారు.



## పంచాయతీ కార్యాలయంలో జిఎస్టిపై స్టాల్ ఏర్పాటు

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద జీఎస్టీ తగ్గింపు వాణిజ్య పనుల శాఖ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి బోర్డ్ నెంబర్ నగలపాటి నాగేశ్వరరాజు పాల్గొని ప్రసంగించారు. జీఎస్టీ తగ్గింపు వివరాలు వెల్లడిస్తూ వస్తువులపై ధరలు ఎంత తగ్గాయో వివరించారు. స్టాల్స్ ఏర్పాటులో నిత్యవసర సరుకులు ప్రదర్శనలో ఉంచి వీటి ధరలు ఎంతెంతో తగ్గాయో వివరించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పనులు శాఖ సురేష్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్, ఎమ్మెల్యే అన్న రాజా, మండల పార్టీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, తిరుమల నాథ్, హేమంత్ రెడ్డి, జగన్నాథం,రవి యాదవ్, వాసుదేవ రెడ్డి, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శి నాగరత్నమ్మ, సెల్వి పంచాయితీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో చందనాభిషేకం

కార్వేటినగరం మేజర్‌న్యూస్: కార్వేటినగరంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో శుక్రవారం కృత్తిక సందర్భంగా చందనంతో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్వీ, అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.



## నార్కోటిక్స్, యాంటీబయాటిక్స్ వినియోగంపై అవగాహన

- మానసిక ప్రభావం కలిగించే మందుల దుర్వినియోగం సమాజానికి తీవ్రమైన ముప్పు
- ఫార్మసిస్టులు ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం నియమాలు పాటించాలి

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలో శుక్రవారం కుప్పం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫార్మా ట్రేడర్స్, మెడికల్ షాపులు, ఔషధ వ్యాపారుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నార్కోటిక్స్ మరియు యాంటీబయాటిక్స్ సరైన వినియోగం, అలాగే ఫార్మా వ్యాపార రంగంలో జీఎస్టీ 2.0 అమలు మార్గదర్శకాలు పై వివరణాత్మక చర్చ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ సురేష్ బాబు, కుప్పం ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్,





టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం , మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ లు హాజరయ్యారు.వారు మాట్లాడుతూ, నార్కోటిక్, మానసిక ప్రభావం కలిగించే మందుల దుర్వినియోగం సమాజానికి తీవ్రమైన ముప్పు అని, ఫార్మసిస్టులు ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం కఠినంగా నియమాలు పాటించాలని సూచించారు. అలాగే, యాంటీబయాటిక్స్ అధిక వినియోగం వల్ల పెరుగుతున్న యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ సమస్య గురించి అవగాహన కల్పించారు.

**వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించకూడదు:** వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించకూడదని, ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడడంలో ఇది అత్యంత కీలకమని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ఫార్మా వ్యాపారంలో తీసుకువస్తున్న మార్పులు, డిజిటల్ ఇన్వాయిసింగ్, పన్ను పారదర్శకత, ఫార్మా లైసెన్సింగ్ నిబంధనలు వంటి అంశాలపై వాణిజ్య పన్ను శాఖ అధికారులు సమగ్ర వివరాలు అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఫార్మసిస్టులు, మెడికల్ ప్రతినిధులు, ఫార్మా డీలర్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్ వాడితే చర్యలు తప్పవు

**కుప్పం, మేజర్ న్యూస్:** ప్రభుత్వం నియమించిన మైక్రాన్ల కన్నా తక్కువ మైక్రాన్లు ఉన్న ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు ఉంటాయని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు హెచ్చరించారు. కుప్పం మున్సిపాలిటీలో ప్లాస్టిక్ కవర్లను వాడకూడదు అంటూ మున్సిపల్ అధికారులు పదేపదే హెచ్చరిస్తున్నా దుకాణదారులు పట్టించుకోలేదు. దీంతో ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న దుకాణదారులకు మున్సిపల్ అధికారులు ఫైన్ వేస్తున్నారు. శుక్రవారం ప్లాస్టిక్ కవర్లు కలిగిన పలు దుకాణాలకు రూ.1000 చొప్పున ఫైన్ విధించినట్లు కమిషనర్ తెలిపారు.



## వైఎస్ఆర్సిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

**నగరి, మేజర్ న్యూస్:** మాజీమంత్రి ఆర్కే రోజా సోదరులు వైరాం ప్రసాద్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ తరపున పేద ప్రజల ఆరోగ్య హక్కుల కోసం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి పార్టీ చేపట్టిన" కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్లను నగరి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి శ్రీమతి ఆర్కే రోజా సోదరులు రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ పేద ప్రజలపై తీవ్ర అన్యాయం చేస్తోందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఉన్నప్పుడు పేదల సంక్షేమానికే ప్రతి పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి నేరుగా ప్రయోజనం అందేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూప్రజా ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. వైఎస్ఆర్సిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమ వివరాలు అక్టోబర్ నుంచి నవంబర్ 2 వరకు అక్టోబర్ 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నవంబర్ 23న నియోజకవర్గాల నుండి కోటి సంతకాల పత్రాల సమర్పణ నవంబర్ 24న పార్టీ కేంద్ర కార్యాలయానికి పత్రాల తరలింపు డిసెంబర్ 6న లక్షోటి సంతకాల పత్రాల అందజేత కార్యక్రమాన్ని వైకాపా అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీమంత్రి ఆర్కే రోజమ్మ చొరవతో, ప్రతి మండలంలో ఉన్న వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, ప్రజలకు మనం వారి పక్షాన ఉన్నామనే సందేశాన్ని ప్రభుత్వానికి స్పష్టంగా తెలియజేయాలని పిలుపునిచ్చారు. కూడా, కోటి సంతకాల సేకరణ సందర్భంగా ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమాలు ఏర్పాటు చేసి,మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి,వారి ద్వారా సంతకాలు చేయించి, ఆ పత్రాలను పార్టీ కేంద్రబికార్యాలయానికి పంపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి నియోజకవర్గస్థాయి వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటి నగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## కుప్పంలో ఎలక్ట్రానిక్ వస్తువుల మేళా

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పంలో ఎలక్ట్రానిక్ వస్తువుల మేళ మండల సమావేశం మందిరంలో నిర్వహించారు. దీనిని ఎమ్మెల్సీ శ్రీకాంత్ శుక్రవారం ప్రారంభించారు. దేశంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలక్ట్రానిక్స్ వస్తువులు, పలు రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గించడంపై నియోజకవర్గ ప్రజలు సీఎం చంద్రబాబు నాయుడుకి, ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. దేశంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలక్ట్రానిక్స్ వస్తువుల పై జిఎస్టి తగ్గించడంపై కుప్పం నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, దేశ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం,కడ పీడీ వికాస్ మరమ్మత్ ,టీటీడీ బోర్డునంబర్ శాంతారామ్ ,కడ సభ్యులు రాజకుమార్ ,మున్సిపాలిటీ ఛైర్మెన్ సెల్వరాజ్ ,మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్ , సత్యేంద్రశేఖర్, ఆర్ ఆర్ రవి, మున్సిపల్ కౌన్సిలర్స్ సోమశేఖర్, జిమ్ దాము, మంజునాథ్, క్లస్టర్ ఇంఛార్జీలు,యూనిట్ ఇంఛార్జీలు,తెలుగుదేశంపార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## బారి వర్షంతో ప్రహరీ గోడ కూలి ఆవు మృతి



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని మర్రిమాను వీధిలో ప్రహరీ గోడ కూలి ఆవు మృతి చెందింది. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కారు షెడ్డుకు సంబంధించిన కాంపౌండ్ వాల్ కూలిపోయింది. కాంపౌండ్ వాల్ పెయింట్ వైపు ఉన్న ఆవుపై పడడంతో పాడి ఆవు మృతి చెందింది. ఆవు యజమానికి న్యాయం చేస్తామని స్థానిక కౌన్సిలర్ దాము భరోసా ఇచ్చారు.

## డయేరియాపై విద్యార్థులకు అవగాహన



**పెళ్లకూరు మేజర్ న్యూస్:** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రోసనూరు నందు శుక్రవారం డయేరియాపై విద్యార్థులకు బంగారమ్మ పేట గ్రామ సచివాలయ సిబ్బంది డయేరియాపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ప్రణయ్ రాయ్ మాట్లాడు కలుషిత తాగునీరు, జంక్‌ఫుడ్ తీసుకోవడం వల్ల, వ్యక్తిగత పరి శుభ్రత పాటించకపోవడం వల్ల డయేరియా సోకుతుందని తెలిపారు.కాబట్టి ప్రతిఒక్కరూ మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ముఖ్యంగా భోజనం చేసేటప్పుడు చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. దోమ కాటుకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డయేరియా సోకితే చేపట్టాల్సిన చర్యలపై వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆవుల శ్రీనివాసులు,వెల్ఫేర్ అసిస్టెంట్ ఒబ్బు చెంచు కిషోర్, మహిళ పోలీస్,ఇంజినీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ 2.0 ఎగ్జిబిషన్ కు అనూహ్య స్పందన

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలు 2.0 లో భాగంగా తగ్గిన జిఎస్టి రేట్లకు అనుబంధంగా శుక్రవారం తిరుపతి శిల్పారామంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌కు అనూహ్య స్పందన లభించింది. ఈఎగ్జిబిషన్ను ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ ప్రారంభించారు. ఎగ్జిబిషన్‌లో వంట ఇంటి సామాన్లు, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, కార్లు, స్కూటర్లు, సోలార్,ఇతర వస్తువులకు సంబంధించి సుమారు 30కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ లో తగ్గిన జిఎస్టి రేట్లు వివరములు తద్వారా వస్తువుల ధరలపై వ్యత్యాసాన్ని వినియోగదారులకు వివరించారు.ఇందులో మహిళలు అధికంగా పాల్గొన్నారు.ఎగ్జిబిషన్లో ఏర్పా టు చేసిన స్టాల్స్ ను రీజనల్ జీఎస్టీ ఆడిట్ మరియు ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయ అడిషనల్ కమి షనర్ నాగేంద్ర పరిశీలించారు వ్యాపారస్తులు, మహిళ వినియోగదారులతో మాట్లాడి మార్కెట్లో జిఎస్టి తగ్గింపు ధరలను అమలు చేస్తున్నారా లేదా అన్న విషయాన్ని ఆయన అడిగి తెలుసుకు న్నారు.. ఈ కార్యక్రమంలో




తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మోహన్ రాజు,రాష్ట్ర నాయకులు కే వి చౌదరి, వాసవి ఏజెన్సీ అధినేత ఏ వి రమణ కుమార్,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మేడికొండ ప్రసాదరావు జన్మదిన వేడుకలు

**తిరుపతి, రెవెన్యూ ,మేజర్ న్యూస్:** బాలాజీ కాలనీ లో అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ భవన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడికొండ ప్రసాదరావు53వ జన్మదిన వేడుకలు శాలువా కప్పి, బొకేలు ఇచ్చి



కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసినదళిత సంఘాలు,టిటిడి ఉద్యోగుల అసోసియేషన్, షెడ్యూల్ కులాల సంఘాలు, సమతా సైనిక్ దళ్, బహుజన ఉద్యోగుల సంఘంఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్టార్ కృష్ణ మాట్లాడుతూమేడికొండ ప్రసాదరావు జాతి కోసం పోరాడే నాయకుడు పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అని చాలామంది నాయకులు అంటుంటారు. దళిత నాయకులలో బంగారు కొండ అని కొనియాడారు . నిజమైన అంబేద్కర్ వారసుడు అని తెలియజేశారు. ప్రసాదరావు మాట్లాడుతూ నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరమశివన్, ధన శేఖర్ , తలారి మహేష్, ఇందిర,గోపి, ఇంద్రముని, చిరంజీవి , రాధాకృష్ణ,రెడ్డప్ప, ప్రభాకర్ సుబ్రమణ్యం ,రమేష్ ,సురేషు ,చెన్నకేశవులు, పాల్గొన్నారు

## సంగీత నృత్య ప్రదర్శనలో మెలుకువలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :**పద్మావతి మహిళా వర్సిటీ వేదికగా శుక్రవారం విద్యార్థులకు సంగీతం, నృత్యం, లలితకళల విభాగంలో ఆచార్య ఆర్ఎన్ఎస్ శైలేశ్వరి, డాక్టర్ యూ హిమబిందు ఆధ్వర్యంలో శుక్రవారం దక్షిణ భారతీయ సంగీతంలో ఆదర్శ గురువు మంగళంపల్లి బాలమురళి కృష్ణ, షరేత్ సంగీత ప్రదర్శనలు వడ్లమాని పద్మావతి అన్నపూర్ణేశ్వరరావు ఎండోమెంట్ కు దాత డాక్టర్ వడ్లమాని ఫణీంద్రుడు ప్రదర్శించారు. ఇందులో బాలమురళీకృష్ణ స్వరపరిచిన రచనలు విద్యార్థి షరేత్ ద్వారా ప్రచారం చేసారు. సిని రంగంలో ఏ విధంగా ప్రసిద్ధి చెందారో అని విపులంగా విద్యార్థినులకు ఆడియో, వీడియో రూపంలో ప్రదర్శించారు. చివరలో దాత ఫణీంద్రుడు విద్యార్థినిలకు క్విజ్ రూపంలో ప్రశ్నలను అడిగి, చెప్పినవారికి



బహుమతులు ప్రదానం చేశారు. ఇలాంటి ప్రదర్శనల ద్వారా వారి గొప్పతనం, సంగీత సేవ గురించి తెలుసుకోవచ్చు అని శైలేశ్వరి తెలిపారు.

## వ్యాసరచన పోటీలలో సుధాహ విద్యార్థులు ప్రతిభ

**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** రాయల్ చెరువు రోడ్ లోని సుధాహ లిటిల్ సిటిజన్స్ హై స్కూల్ నందు లైన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు హ్యాపీ మైండ్ హెల్దీ లైఫ్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ రీజియన్ చైర్పర్సన్ లైన్ మక్కిన భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ మధు, లైన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి అధ్యక్షులు బండి మధుసూదన రెడ్డి, కార్యదర్శి చెన్నుపాటి చక్రపాణి, కోశాధికారి వి పురుషోత్తమ నాయుడు, సభ్యులు రామచంద్రారెడ్డి ప్రైమరీ హెచ్ఎం లలిత హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. లైన్స్ క్లబ్ రీజన్ చైర్పర్సన్ లైన్ మక్కెన భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని, మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలన్నారు.



ప్రతి ఒక్కరికి ఆరోగ్యం బాగుంటే తద్వారా వారి వారి విధులు చక్కగా నిర్వహించుకోవచ్చు అని, విద్యార్థులు బాగా చదువుకొని మంచి స్థాయికి వెళ్లాలని తెలియజేశారు. అధ్యక్షులు బండి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యా సమాజంలో విద్యార్థులు మరింత ముందుకు వెళ్లాలంటే చక్కటి ఆరోగ్యాన్ని మొదటగా కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## వర్షంలో కూడా ప్రజలకు అండగా ఉంటాం

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలో ప్రజల సూచనతో వెంటనే చర్య తీసుకుంటూ అధికారులు రోడ్డుపనులు చేపట్టారు. నిన్న రాత్రి కుప్పం ఎమ్మార్వో కార్యాలయం ముందు, గర్ల్స్ హైస్కూల్ సమీపంలోని ఆర్ అండ్ బీ రోడ్డులో ఏర్పడిన గుంతలను ప్రజలు గుర్తించి సమస్యను తెలియజేశారు. వర్షం పడుతున్న సమయంలోనే ఆర్ అండ్ బీ శాఖ సహకారంతో డ్యామేజ్ అయిన గుంతలను పూడ్చే పనులు ప్రారంభమయ్యాయి. దీంతో అక్కడి వాహనదారులు, విద్యార్థులు, పాదచారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కొంతవరకు తగ్గాయి. ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మైనారిటీ అధ్యక్షుడు జాకీర్, విస్తరణ కమిటీ సభ్యుడు మంజునాథ పాల్గొన్నారు. అధికారులు ప్రజలతో కలిసి రాత్రివేళలోనే చర్యలు తీసుకోవడం స్థానిక ప్రజల్లో ప్రశంసలు పొందింది. ప్రజలు తమ సమస్యలను వెంటనే పరిష్కరించిన మున్సిపల్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కుప్పం పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి గుంతలు పూడ్చే చర్యలు త్వరితగతిన చేపట్టాలని ప్రజలు అభిలషిస్తున్నారు.

## జీవిత భీమా భవితకు ధీమా




**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** కేంద్రప్రభుత్వం భీమా సంస్థలు ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు వారి భవితకు, ఆర్థికభద్రతకు ఎంతగానో దోహదపడుతున్నాయి. ప్రజలు ఆయా భీమాపథకాలను సద్వినియోగం చేసుకుంటే ఎన్నో ఆర్థికప్రయోజనాలు ఉంటాయి అని పల్లాం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ శివ మానంది పేర్కొన్నారు. శ్రీకాళహస్తి మండలం గంగలపూడి గ్రామంలో ధనమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించింది. ఆ విషయం తెలుసుకున్న వీడ్స్ సిపిఎల్ కౌన్సిలర్ చిగురుపాటి కిరణ్ బ్రాంచ్ మేనేజర్ నకు తెలియపరిచి నామినీ అయినా ఆమె కుమారుడు బి మహేష్ నకు 2 లక్షలు రూపాయలు వరకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం కింద వారికి చెక్ ఇచ్చి క్లెయిమ్ చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో వీడ్స్ సి ఎఫ్ ఎల్ క్లస్టర్ కో -ఆర్డినేటర్ కె చెంచయ్య, శ్రీకాళహస్తి సి ఎఫ్ ఎల్ సెంటర్ కౌన్సిలర్స్ . కిరణ్ కుమార్, డి వినోద్ కుమార్, ఎ సుప్రియ పాల్గొన్నారు.

## జెఏసి చైర్మన్ కు అభినందనలు



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండల సచివాలయ ఉద్యోగులకు సచివాలయ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా నూతనంగా పదవి దక్కించుకున్న ఒబ్బు చెంచు కిషోర్ కు మండల జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఒబ్బు చంద్రశేఖర్ హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా చెంబేడు లోని వారి నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసారు.

## మెడల్స్ సాధించిన ఎస్వీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ యూ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన ఇంటర్ కాలేజ్ పురుషుల జూడో, కరాటే, టైక్వాండో టోర్నమెంట్లో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఏడు బంగారు పతకాలు, 10 సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కళాశాలలో అకడమిక్ విద్యతో పాటు క్రీడలకు పెద్దపీట వేసి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున రావు, పీడీ డాక్టర్ ముస్తాక్ అహ్మద్, అధ్యాపకులు పాల్గొని ప్రతిభ చూపిన విధ్యార్థులను అభినందించారు.



## ఎగుమత్యం నది వంతెనను పరిశీలించిన ట్రైనింగ్ కలెక్టర్ రాజేంద్ర పి. డేల్

### - తాత్కాలిక వంతెనకు నష్టం
### - వాహన రాకపోకలు నిలిపివేత...



**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** తవణంపల్లి మండలం మత్యం పంచాయతీ పరిధిలోని ఎగుమత్యం, దిగుమత్యం గ్రామాల మధ్య నదిపై తాత్కాలికంగా నిర్మించిన వంతెన ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా దెబ్బతింది. వంకలో నీరు ఉధృతంగా ప్రవహించడం వల్ల వంతెనకు నష్టం కలగడంతో, ట్రైనింగ్ కలెక్టర్ రాజేంద్ర పి. డెల్ వెళ్లి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు మండల తహసిల్దార్ సుధాకర్, ఆర్ఐ జీవ, వీఆర్వో ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులు ఉన్నారు. అధికారులు వంతెనపై వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పికెటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎగుమత్యం గ్రామ ప్రజలు వంతెన పూర్తిగా దెబ్బతినడం వల్ల రాకపోకలు తీవ్రంగా అంతరాయం కలుగుతోందని, కర్ణాటక రాష్ట్రం నుండి కానిపాకం, తిరుపతి వైపు ప్రయాణించే వాహనదారులు నడకన వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. దీనిపై ప్రభుత్వం స్పందించి శాశ్వత వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజల ఆందోళనపై స్పందించిన ట్రైనింగ్ కలెక్టర్ రాజేంద్ర పి. డేల్, సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, దేవుని సిబ్బంది పాల్గొన్నారు.

## డప్పు కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గ పరిధిలోని డప్పు కళాకారుల సమస్యల పరిష్కారానికి వారి ఐక్యమత్యమే ప్రధాన మార్గమని దళిత నాయకులు, దళిత యువజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కన్నన్ తెలిపారు. శుక్రవారం కుప్పం పట్టణంలోని శ్రీ రాజావారి పార్కులోని కమ్యూనిటీ భవనంలో



మండల పరిధిలోని డప్పు కళాకారులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కన్నన్‌ను డప్పు కళాకారులు ఘనంగా సన్మానించారు. అనంతరం కళాకారులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వారికి ప్రభుత్వం తరఫున అందవలసిన వివిధ రకాల ప్రయోజనాలు, పథకాలు ఇంకా చేరని విషయాన్ని వివరించి సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన కన్నన్ మాట్లాడుతూ "డప్పు కళాకారుల సమస్యలు ఎంతో కాలంగా విస్మృతిలో పడ్డాయి. ఇప్పుడు మీరు అందరూ ఒక వేదికగా ఐక్యంగా నిలిస్తే ప్రభుత్వం దృష్టిని ఆకర్షించడం సులభం అవుతుంది. ప్రత్యేక డప్పు కళాకారుల సంఘం ఏర్పాటుకు నేను స్వయంగా ముందుండి కృషి చేస్తాను" అని తెలిపారు. అలాగే ఈ సమస్యలను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, పీకేఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సహకారంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డప్పు కళాకారుల కళాత్మక ప్రతిభను సంరక్షించడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే విధంగా పథకాలను అందించేందుకు కృషి చేస్తానని కన్నన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో డప్పు కళాకారులు, స్థానిక దళిత నాయకులు, యువజన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సూపర్ సూపర్ సేవింగ్స్ మెగా ఎగ్జిషన్



**నగరి, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జి ఎస్ టీ 2.0 అనగా సూపర్ జీఎస్టీ సూపర్ సూపర్ సేవింగ్స్ కార్యాక్రమములో భాగంగా నగరి ప్రభుత్వ డిగ్రీ కాళాశాల యందు మెగా ఎగ్జిషన్ డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ జిఎస్టీ పూర్ణం ఆద్వర్యంలో నగరి పురపాలక సంఘ కమిషనరు వారు రిబ్బన్ కతర్తించి ఎగ్జిషన్ ను ప్రారంభించండము జరిగినది. సదరు ఎగ్జిషన్ నందు వివిధ కంపెనీలు యొక్క కార్లు, ఎలేట్రిక్ వాహనాలు, గృహ ఉపయోగ వస్తువులు తమ యొక్క మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను ప్రదర్శించము జరిగినది. కార్యాక్రమము నందు పట్టణ ప్రజలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని ముందు వున్నా జివిస్టీ మరియు తగ్గినా జి ఎస్ టీ గురించి ఆరా తీయడం జరిగినది. డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ , జి ఎస్ టీ పూర్ణం మాట్లాడుతూ, ఎవరైనా వ్యాపారవేత్తలకు గాని ప్రజలకు గాని జి ఎస్ టీ మీద ఎటువంటి సందేహాలు ఉన్నా ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా అవగాహన మరియు ఫిర్యాదు చేయవచ్చునని తెలియజేశారు. మున్సిపల్ కమీషనర్ కృష్ణా రెడ్డి మాట్లడుతూ పురపాలక సంఘ పరిధి యందు ఉండే వ్యేపార వేత్తలు జి ఎస్ టీ వివరాలను తమ సమస్తా యందు ప్రదర్శించవలసినదిగా సూచించారు.

## ముక్కంటి సేవలో ధర్మశాల ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం ధర్మశాల శాసనసభ్యులు సుధీర్ శర్మ, హమీర్పూర్ శాసనసభ్యులు ఆశిష్ శర్మ శుక్రవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయంలో ప్రత్యేక రాహుకేతు పూజలు చేయించుకున్న శాసనసభ్యులు అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటం ప్రసాదాలు అందజేయగా వేద పండితులు ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపీఆర్ఓ రవి పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా గణపతి హెూమం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వెలసిన అంజి అంజి గణపతి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సంకటహర చతుర్థిని పురస్కరించుకొని గణపతి హెూమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారి ప్రత్యేక పూజలు హారతులు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి అర్చకులు వేద పండితులు పాల్గొన్నారు.

## తంగేళ్లపాలెం పిఏసిఎస్ బ్యాంకును పరిశీలించిన తెలంగాణ ఆర్ సి ఎస్ ప్రతినిధులు

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం తంగెళ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆర్ సి ఎస్ ఇన్చార్జి బి. నంద కిషోర్, తదితరులు సందర్శించారు. తిరుపతిలో సదస్సుకు హాజరైన వారు శుక్రవారం తంగెళ్లపాలెం పీ.ఏ.సీ.ఎస్ కు వెళ్లారు. తంగేళ్లపాలెం పిఏసిఎస్ బ్యాంకులో లావాదేవీలను, ఈకేవైసీ నమోదు, రుణ పంపిణీ, హార్డ్వేర్ కిట్లు తదితరాలను పరిశీలించారు. టెక్నాలజీ వినియోగం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నాగవర్ధన, డిసిఎఒ కె. బ్రహ్మానంద రెడ్డి, డిఎల్ సిఓ జె.సురేష్ కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డి.నాగభూషణం, సంఘ అధ్యక్షులు బి. భాస్కర్, సంఘం సిఈఓ పి. చిరంజీవి రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



## పొంగిపొర్లుతున్న వాగులు వంకలు



**ఎస్ ఆర్ పురం మేజర్ న్యూస్ :** తుఫాన్ నేపథ్యంలో మండలంలో లో గురువారం రాత్రి విస్తృతంగా వర్షం కురుస్తుండటంతో జనజీవనం స్తంభించి, పంటలు నీటమునిగి, వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పాతపాలెం జిఎంఆర్ పురం ఎగువ కమ్మ కండ్రిగ వరకు ఎస్ఆర్ పురం పంచాయతీ లో పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించడంతో గ్రామ ప్రజలు అవస్థల పాలయ్యారు. ఎగువ కమ్మ కండ్రిగ బ్రిడ్జికి మరియు మిగతా వాటికి త్వరలోనే శాశ్వత పరిష్కారం కూటమి ప్రభుత్వం చేస్తుందని జీడి నెల్లూరు ఎమ్మెల్యే థామస్ తెలిపారు అదేవిధంగా వాగులు వంకలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు అదేవిధంగా నీట మునిగిన పంటలను అంచనా వేయాలని సంబంధిత అధికారులు స్పందించాలని ప్రజలు వాపోతున్నారు.

## పి ఫోర్ విజన్ 2047 కి శెట్టిపేట పంచాయితీ ఎర్రగానిపల్లి గ్రామం ఎంపిక!

### సీనియర్ టీడీపీ నాయకులు లక్ష్మణ రాజు (పతి రాజు)!



**చౌడేపల్లి / పుంగనూరు మేజర్ న్యూస్ :** చౌడేపల్లి మండలం శెట్టిపేట పంచాయితీ ఎర్రగానిపల్లి గ్రామం పి ఫోర్ విజన్ 2047 కు ఎంపికైందని, సి.వి.ఐ.పి టీం శుక్రవారం టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మణ రాజు (పతి రాజు) ఆధ్వర్యంలో పర్యటించడం జరిగింది. మొదటి విడత లో భాగంలో ఇళ్లకు కాంక్రిట్, ప్లాస్టింగ్ పూర్తిస్థాయిలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా పతి రాజు మాట్లాడుతూ ఇప్పటికే గ్రామం లో తాగు నీటి సదుపాయం, విద్యుత్ దీపాలు సదుపాయం కల్పించడం జరిగిందని, గ్రామం లో పేదల గృహాలు మధ్యంతరంగా ఆగిపోయిన యానాది ఇళ్లకు దీపావళి రోజు నాటికి మూడు ఇళ్లకు సంబంధించిన గృహఉపయోగకర, నిత్యవసర వస్తువులు, ఇంటికి సంబంధించిన పూర్తి వసతులు కల్పించి గృహప్రవేశం నకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇక రాబోయే రోజుల్లో ఇక్కడ ఉన్నటువంటి ఇండ్లకు మౌలికవసతుల లో భాగంగా రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు, మరుగుదొడ్లు వంటి కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## అక్రమ రవాణా చేస్తున్న మద్యం స్వాధీనం



**ఒకరు అరెస్టు - ఎక్సైజ్ సీఐ లావణ్య**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి మండలం పంగూరు మార్గంలో ఉన్న ఈదులు కాల్వ వద్ద శ్రీకాళహస్తి ఎక్సైజ్ పోలీసులు ఒకరిని అరెస్టు చేసి 15 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ లావణ్య కథనం మేరకు వారికి అందిన రహస్య సమాచారం మేరకు శ్రీకాళహస్తి మండల సరిహద్దులో పంగూరు సమీపంలోని ఈదులు కాల్వ వంతెన వద్ద శ్రీకాళహస్తి మండలం నారాయణపురం నకు చెందిన చిర్రి వెంకటేష్ బ్యాగులో మద్యం సీసాలతో వస్తుండుగా మాటు వేసి పట్టుకున్నారు.అతని వద్ద మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని శ్రీకాళహస్తి ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం కేసు నమోదు చేశారు. ఫోటో అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్.

## లాటరీ టికెట్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



**పలమనేరు మేజర్ న్యూస్ :** పలమనేరు పట్టణంలో లాటరీ టికెట్లు విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన శుక్రవారం స్థానిక పలమనేరు అర్బన్ పోలీస్ స్టేషన్ నందు చోటుచేసుకుంది. పలమనేరు అర్బన్ సీఐ మురళీమోహన్ కథనం మేరకు వివరాలు ఇలా... మధ్యాహ్నం మాకు రాబడిన సమాచారం మేరకు పలమనేరు టౌన్, పాతపేట, పోలీస్ లైన్ లో నివాసం ఉంటున్న అహ్మద్ అనే వ్యక్తి లాటరీ టికెట్లు విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో అతన్ని పట్టుకొని లాటరీ టికెట్లు అమ్మగా వచ్చిన 5020/- రూపాయలు డబ్బులు స్వాధీనం చేసుకొని, అదేవిధంగా 199 లాటరీ టికెట్లు విలువ 22,750/- స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఇతనికి లాటరీ టికెట్లు అమ్మిన చౌడప్ప, పలమనేరు టౌన్ అనే వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.అతని మీద కూడా కేసు నమోదు చేయబడినదని సిఐ మురళీమోహన్ తెలిపారు.

## మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు



**శాంతిపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కడపల్లి కేజీబీవీ లో శుక్రవారం మానసిక ఆరోగ్యంపై మరియు కెరీర్ అవగాహనపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మన చిత్తూరు జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ (జీసీడీఓ) అయినటువంటి ఇంద్రాణి, శాంతిపురం మండలం మండల విద్యాశాఖ అధికారి చంద్రమ్మ, కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్రీమతి జమున జిల్లా కెరీర్ మానసిక ఆరోగ్య కౌన్సిలర్స్ ఈ.చామంతి, కె.మహేశ్వరి, వై.మనీష్ రెడ్డి ఈ కార్యక్రమం లో భాగస్వాములై విద్యర్థులకు వారి విలువైన సూచనలు అందించారు విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా వుండాలంటే కొన్ని మంచి అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు అలాగే ప్రతికూల ఆలోచనలను దూరంగా వుంచి పాజిటివ్ గా ఆలోచించడం, మిత్రులు, కుటుంబ సభ్యులతో మాట్లాడి మనసులోని భావాలను పంచుకోవడం అవసరం అని సూచించారు మొబైల్ ఫోన్లు ఎక్కువగా వాడడం వల్లన మన మానసిక ఆరోగ్యం ఎలా కుంటుపడుతుందో వివరించారు. మానసిక ఒత్తిడి ఎక్కువ అయినపుడు నిపుణులను, కౌన్సెలర్ను, సైకాలజిస్టులను సంప్రదించడం మంచింది అని అవగాహన కల్పించారు.

## పీఈఎస్ వైద్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం - ర్యాగింగ్‌పై సున్నా సహనం




**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం పీఈఎస్ వైద్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించబడింది. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ మరియు డీన్ డాక్టర్ హెచ్ ఆర్ కృష్ణరావు అధ్యక్షత వహించారు. గుడుపల్లి పోలీస్ స్టేషన్ ఉప ఇన్‌స్పెక్టర్ డి శ్రీనివాసులు, అధ్యాపకులు, పరిపాలనా సిబ్బంది, కమిటీ సభ్యులు, సీనియర్ విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశాన్ని ప్రారంభించిన డాక్టర్ కృష్ణ రావు మాట్లాడుతూ కళాశాలలో ర్యాగింగ్‌పై సున్నా సహన విధానం అమలులో ఉందని స్పష్టం చేశారు. ర్యాగింగ్ ఏ రూపంలోనైనా మాటలతో, శారీరకంగా లేదా మానసికంగా అసలు సహించబడదని ఆయన తెలిపారు. సీనియర్ విద్యార్థులు కొత్త విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని, హాస్టళ్లలో, తరగతి గదుల్లో స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పాలని సూచించారు. విద్యార్థుల మధ్య పరస్పర గౌరవం, వృత్తి నైతిక విలువలు, సమానత్వం పాటించడం వైద్య వృత్తిలో అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. తరువాత మాట్లాడిన డి.శ్రీనివాసులు ర్యాగింగ్‌కు సంబంధించిన చట్టపరమైన పరిణామాలను వివరించారు. ర్యాగింగ్ నేరంగా పరిగణించబడుతుందని, దానికి పాల్పడిన వారికి జైలు శిక్ష, సస్పెన్షన్ లేదా బహిష్కరణ వంటి కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఎటువంటి వేధింపులు ఎదురైనా వెంటనే కాలేజీ యాంటీ ర్యాగింగ్ హెల్ప్‌లైన్ లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదు చేసిన విద్యార్థుల గోప్యత పూర్తిగా కాపాడబడుతుందని హామీ ఇచ్చారు. సమావేశంలో కమిటీ సభ్యులు ర్యాగింగ్ నిరోధానికి చేపట్టిన చర్యలను సమీక్షించారు. వాటిలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు, క్యాంపస్ మొత్తం పోస్టర్లు, హెల్ప్‌లైన్ నంబర్ల ప్రదర్శన, హాస్టళ్లలో, ముఖ్య ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, 24 గంటల హెల్ప్‌లైన్ వంటి చర్యలు ఉన్నాయి. అధ్యాపకులు, విద్యార్థి ప్రతినిధులు మాట్లాడుతూ పీఈఎస్ వైద్య కళాశాల ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా కొనసాగేందుకు అందరూ కలిసి కృషి చేయాలని సంకల్పించారు. విద్యార్థుల భద్రత, గౌరవం, సౌహార్ద వాతావరణం కోసం కళాశాల అంకితభావంతో పనిచేస్తుందని పేర్కొన్నారు. సమావేశం ముగింపు సందర్భంగా అన్ని సభ్యులు విద్యార్థుల రక్షణ, గౌరవం, మరియు ర్యాగింగ్ నిర్మూలనకు కట్టుబడి ఉండేలా ప్రమాణం చేశారు.

## ఫార్మేటివ్ అసెస్మెంట్ రెండు పరీక్షలు ప్రారంభం



**పలమనేరు మేజర్ న్యూస్ :** మండలంలో అన్ని యాజమాన్య పాఠశాలలో సోమవారం నుండి అనగా 13-10-2025 నుండి ఫార్మేటివ్ అసెస్మెంట్-2 పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిణి పి.లీలారాణి మాట్లాడుతూ... ఒకటి నుండి 5వ తరగతి వరకు సెప్టెంబర్ 13 నుండి 15వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని అదే ఉన్నత పాఠశాలలకు అనగా 6 నుండి 10వ తరగతి చదివే పిల్లలకు సెప్టెంబర్13 నుండి 16 వరకు పరీక్షలు జరుగుతాయని పరీక్షలు మండలంలో అన్ని యాజమాన్య పాఠశాలలు టైం టేబుల్లో ఉన్న తేదీలు అనుసరించి పరీక్షలు జరపాలని రాసేటప్పుడు పిల్లలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో జరగాలని సూచించడం జరిగింది. అదేవిధంగా ప్రశ్న పత్రాలు వారి సి.ఆర్.సి లు పరీక్ష తేదీలలో ప్రాథమిక పాఠశాలలు వారు కేటాయించిన సి ఆర్ సి లో తీసుకోవాలని హై స్కూల్స్ ఆయా సబ్జెక్టు తేదీల్లో ఒక గంట ముందు మండల విద్యాశా ఖ అధికారి కార్యాలయంలో చూసుకోవాలనేసి సూచించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి బాలసుందరం మాట్లాడు తూ... పరీక్ష నిర్వహణకు సంబంధించి కమిషనర్ ఆదేశాల మేరకు పరీక్షలు నిర్వహించాలని 3,4,5 తరగతి విద్యార్థులకు టి ఏ ఆర్ ఎల్ కు సంబంధించి ప్రశ్నపత్రంలో టూల్ 2 విభాగంలో బేస్ లైన్ అసెస్మెంట్ నిర్వహించుకోవాలని విషయంపై ఇదివరకు గ్రూపులో పంపించడం జరిగిందని .ఆ ప్రకారంగా పరీక్షలు నిర్వహించాలని రోజున టి ఎ ఆర్ ఎల్ ఎగ్జా మ్స తెలుగు ఎగ్జామ్స రోజున తెలుగు ఇంగ్లీష్ ఎగ్జామ్ రోజున ఇంగ్లీష్ మాథ్స ఎగ్జామ్ రోజున మ్యాచ్ టి ఏ ఆర్ ఎల్ పరీక్షలు నిర్వహించాలని సూచించడం జరిగింది.

## జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం



**రొంపిచెర్ల మేజర్ న్యూస్ :** మండల ఎంపీడీవో కార్యాలయంలో జిఎస్టి స్పెషల్ ఆఫీసర్ మురళీకృష్ణ, ఇంచార్జ్ ఎంపీడీవో రెడ్డప్పచారి ఆధ్వర్యంలో జీఎస్టీ మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఎగ్జిబిషన్ స్టాల్ లు ఏర్పాటు చేశారు. స్థానిక వ్యాపారస్తులు వివిధ రకాల ఉత్పత్తులను స్టాల్ లో ప్రదర్శించారు. జీఎస్టీ వల్ల సేవింగ్స్ పెరుగుతుందని జీఎస్టీ స్పెషల్ ఆఫీసర్ అన్నారు. జిఎస్టి తగ్గించడం వలన ధరలో వచ్చే వ్యత్యాసం గురించి మండల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారస్తులు, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్రిక్తత వాతావరణంలో సరిహద్దు పనులు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని అనకవోలు గ్రామ పంచాయతీ వెంకటరాయ ల గుంట సరిహద్దు పనుల్లో ఉద్రిక్తత వాతావ రణం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే అనకవోలు గ్రామ పంచాయతీ రెవిన్యూ లోని సర్వే నెంబర్ 207 లోని 9 ఎకరాల 68 సెంట్లు వెంకట రాయల గుంట చెరువు ఉం ది. ఈ చెరువు ఆక్రమణకు గురైందని గ్రామస్తులు జిల్లా స్థాయిలో ఫిర్యాదులు చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఇరిగేషన్ డి.ఈ విశ్వనాథ్ ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు వెంకట రాయల గుంట చెరువుకు సరిహద్దు పనులను జేసీబీ యంత్రాల ద్వారా చేపట్టారు. దీంతో అనకవోలు, పెరుమాళ్ళ పల్లి గ్రామస్తులు జేసీబీ యంత్రాలకు అడ్డుగా వచ్చి సరిహద్దు పనులను అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ కొద్దిసేపు అధికారులకు గ్రామస్తులకు వాగ్వివాదలతో తీవ్రమైన ఉత్కంఠ నెలకొంది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై కె. నాగరాజు రంగంలోకి దిగి గ్రామస్తులను అధికారులను సర్దు పరచి సరిహద్దు పనులను శాంతియిత మార్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సరిహద్దు పనులు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి, మండల గ్రామ రెవిన్యూ అధికారి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ధన్వంతరి జయంతి సానుకూలంగా స్పందించిన మంత్రి



### నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కు బీసీ మంత్రి హామీ

**తిరుపతి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు సురవరపు నాగరాజు, లంక రత్న రావు, మద్దిరాల గంగాధర్, నిడమానూరు రమేష్, పుల్లేటికుర్తి రమేష్ లు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత ను కలిసి ఆయుర్వేద మూల పురుషుడైన శ్రీ ధన్వంతరి జయంతి వేడుకలు గురించి ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు త్వరత గతిన మంజూరు చేయాలని మంత్రి ని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో కార్పొరేట్ సెలూన్ల ప్రభావాన్ని నిరోధించమని కోరడం జరిగింది.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్



**పలమనేరు మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకముగా చేపట్టిన **"సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్"** కార్యక్రమములో భాగంగా పలమనేరు పట్టణ పరిధిలో పురపాలక సంఘ ఎదురుగా వివిధ సంస్థల ద్వారా స్టాల్స్ ను ఏర్పాటు చేయడము జరిగినది. సదరు కార్యక్రమములో భాగంగా ప్రజలకు ప్రభుత్వము వారు నిర్దేశించిన రేట్లను ( జిఎస్టి తగ్గుదలతో) ధర ఆదా పట్టిక ప్రదర్శన కర పత్రములు పంపిణీ చేయడము జరిగినది. పై కార్యక్రమమును ఉద్దేశించి కమీషనర్ రమణా రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా చేపట్టిన జీఎస్టీ-2.0 సంస్కరణలతో 99 శాతం వస్తువులు సేవలు పన్ను రహితముగా ఉన్నాయని లేదా 5 శాతం లేదా 18 శాతం జీఎస్టీ ని కలిగి ఉన్నాయని, గతములో కిరాణా సామాగ్రి పై జిఎస్టి18 శాతం / 12 శాతం / 5 శాతం ఉండేదని ప్రస్తుతము నిల్ /5 శాతం గా ఉన్నదని (13 శాతం వరకు పొదుపు), రోజువారీ నిత్యావసరాలు గతములో 18 శాతం / 12 శాతం ఇప్పుడు 5 శాతం గా (13 శాతం వరకు పొదుపు) గా ఉన్నదని ఆరోగ్యం మరియు జీవిత భీమా పై గతములో 18 శాతం ఉండేదని ఇప్పుడు నిల్ (18 శాతం వరకు పొదుపు) మందులు స్టేషనరీ పై గతములో 12 శాతం /5 శాతం ఉండేదని ఇప్పుడు నిల్ /5 శాతం ఉన్నదనీ (7 శాతం నుండి 12 శాతం వరకు పొదుపు) మొదలైన వాటిపై కూడా గరిష్ట పొదుపు కలదని ప్రజలకు వివరించినారు. మధ్యాహ్నం గం. 1.00లకు పలమనేరు పురపాలక సంఘమునకు సంబంధించి కమీషనర్, రమణా రెడ్డి ఆధ్వర్యములో ఎద్దులసంత వీధి నందు గల మంచి నీటి సరఫరా పంప్ హౌస్ మోటార్లకు,నీటి సరఫరా చేయు వాటర్ టాంకర్లకు మొదలగు వస్తు సామాగ్రికి ఆయుధ పూజ నిర్వహించడము జరిగినది. పలమనేరు పురపాలక సంఘ కార్యాలయములోని పారిశుధ్య వాహనములకు, ట్రాక్టర్లకు, ట్రాలీలకు ఆయుధ పూజ కార్యక్రమము నిర్వహించడము జరిగినది. ఈ సందర్భముగా పారిశుధ్య కార్మికులను సిబ్బందిని ఘనంగా సన్మానించడము జరిగినది. పై కార్యక్రమముల నందు రమణా రెడ్డి, మునిసిపల్ కమీషనర్, ఖాదర్ మొహిద్దీన్, మునిసిపల్ మేనేజర్ జీఎస్టీ అసిస్టెంట్ కమీషనర్ హరి ప్రసాద్, బాబా, మెప్మా సీఎంఎం రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ టి. సుబ్రహ్మణ్యం గౌడ్,ప్రజా ప్రతినిధులు ఖాజా పీర్, కుమార్ శెట్టి,ఏ. కిరణ్ కుమార్, బలరాం శెట్టి, గిరి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యులు నాగరాజు,నాగమణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ సిరిపురం సీతారామయ్య, మెప్మా,ఆర్ పి లు, పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో మరో నిందితుడు విజయ్ అరెస్ట్



### నేరస్తులపై ఉక్కు పాదం మోపుతున్న సత్యవేడు పోలీసులు

**సత్యవేడు మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా సత్యవేడు పోలీసులు నేరస్తులపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు రౌడీయిజానికి పాల్పడేవారిపట్ల నిఘా ఉంచి ఇందుకు సంబంధించిన కేసులు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరపరిచి రిమాండ్ కు పంపుతున్నారు. ఈ క్రమంలో వివిధ కేసులు సంబంధించి గత రెండు వారాలుగా నిందితుల అరెస్టుల పరంపర కొనసాగుతుంది.

ఈ నేపథ్యంలోనే గంజాయి కేసుకు సంబంధించి రెండో నిందితుడు విజయ్(30) ను పోలీసు అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో సిఐ మురళి నాయుడు ఆధ్వర్యంలో నిందితుని మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సిఐ మురళి నాయుడు మాట్లాడుతూ గత నెల 19వ తేదీన ఒకటిన్నర కిలో గంజాయిని, ద్విచక్ర వాహనాన్ని మాదర్పాకం మలుపు వద్ద స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి ఇదివరకే నిందితుడు శ్రీధర్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరిగింది అన్నారు. అయితే అప్పటినుంచి మరో నిందితుడు విజయ్ పరార్లో ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో పుత్తూరు డిఎస్పి రవికుమార్ సూచన మేరకు దీనిపై రెండో పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ క్రమంలో సత్యవేడు పట్టణం చెన్నై మార్గంలో దలవాయి అగ్రహారం వద్ద శుక్రవారం ఉదయం రెండో నిందితుడు విజయ్ను అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు. అయితే గంజాయి కేసుకు సంబంధించి పట్టణంలో నివసిస్తు ప్రస్తుతం రిమాండ్ లో ఉన్న మొదటి నిందితుడు శ్రీధర్ కు రెండో నిందితులు విజయ్ స్వయాన తమ్ముడు అన్నారు. నిందితుడు విజయ్ ను కోర్టులో హాజర పరిచి రిమాండ్ కు పంపినట్టు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఐ రామస్వామి, పలువురు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## వీసీ గా రజక సామాజిక వర్గానికి ఇవ్వడం పట్ల చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటాం...



### రాష్ట్ర రజక జనసేవ సంఘం అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య..

**తిరుపతి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా తమ రజక సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ వెంకట సుబ్బారావుకు విజయనగరం గురుజాడ యూనివర్సిటీ వైస్ ఛాన్స లర్ గా నియమించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, కూటమి ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటామని రాష్ట్ర రజక జనసేవ సంఘం అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య తెలిపారు. మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రజకులకు సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు 2018లో రజకులకు మొట్టమొదటిసారిగా శాసనమండలిలో విశాఖ నుండి దువారపు రామారావును శాసనమండలి సభ్యులుగా ఆనాడు చంద్రబాబు నాయుడు నియమించడం జరిగిందని గుర్తు చేశారు. 2024 ఎన్నికలలో రాష్ట్ర అసెంబ్లీలో మొట్టమొదటిసారిగా గుంటూరు నుండి తమ సామాజిక వర్గానికి చెందిన గల్లా మాధవిని గుర్తించి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపడం జరిగిందన్నారు. అంతేకాకుండా టిడిపి రాష్ట్ర కమిటీ లో ఆరు మంది తమ సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం కల్పించడం పట్ల జీవితాంతం చంద్రబాబు నాయుడుకు, యువనేత నారా లోకేష్, కుటుంబ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అక్కినపల్లి లక్ష్మయ్య తెలిపారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్లు మదనమోహన్ కరాటే చంద్ర, రజక సంఘం నేతలు మల్లెల నాగరాజ్ గంధం బాబు వల్ల గుంట అశోక్, చెంబకూరు రాజయ్య, సుధాకర్ చాకలి శంకర్ ఉన్నారు.

## ఘనంగా జనసేన ఉపాధ్యక్షులు జన్మదిన వేడుకలు



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని శిరసనంబేడు గ్రామానికి చెందిన జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు కుంపటి శ్రీను జన్మదిన వేడుకలు నాయుడుపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ కుంపటి శ్రీను ను శాలువాతో సత్కరించి హృదయ పూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు, నాయుడుపేట మండల ప్రెసిడెంట్ ఎ.ఎమ్.సి డైరెక్టర్ గిండి సతీష్, జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ ఫాన్స్ ప్రెసిడెంట్ బాలు శెట్టి, మరియు జనసేన నాయకులు జ్యోతిష్ సగ్గం మహేష్, పవన్ కళ్యాణ్, నంద, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం మహిళా నాయకురాలు సుమతి జన్మదినంలో బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషిత రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆలం సుమతి జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి, మాతృమూర్తి బొజ్జల బృందమ్మలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సుమతికి జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోధ నేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నాం : ఫ్యాప్టో !



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** బోధ నేతల కార్యక్రమాలను బహిష్కరిస్తున్నట్లు మండల ఫ్యాప్టో నాయకుడు లింగమూర్తి అన్నారు. బోధనేతర పనులకు స్వస్తి పలుకుతామంటూ శుక్రవారం వారు స్థానిక ఎంఈఓ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు మధ్యాహ్న భోజన పథకం నకు సంబంధించిన పనులు మాత్రమే ఉపాధ్యాయులు చేపడుతారన్నారు. మూల్యాంకనానికి సంబంధించిన పరీక్షల నిర్వహణకు తప్ప ఏ ఇతర బోధనేతర పనులకు తాము స్వస్తి పలుకుతున్నట్లు వివరించారు. అవసరమైన గూగుల్ సీట్లు నింపడం విద్యా శక్తి జీఎస్టీ 2.0 లాంటి సీజనల్ ప్రచార కార్యక్రమాలను చేపట్టబోమని తెలియజేశారు. అనంతరం ఎంఈఓ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల టాప్ టు నాయకులు జగన్మోహన్ రెడ్డి, సుధాకర్ నాయుడు, మునిరాజా, బాబు, రమేష్, నాగరత్నమ్మ, సుమిత్ర, మోహన్, శివ, శంకర్ రెడ్డి, రాధాకృష్ణ, రమణప్ప, హరినాథ్, రమేష్, అర్జున్, నాయక్, రాజేష్, మనోహర్, రాణి, శంకర్ నాయక్, లక్ష్మీపతి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సురేంద్ర నగరం గ్రామంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

**కార్వేటినగరం మేజర్ న్యూస్ :** కార్వేటి నగరం మండలం సురేంద్ర నగరం పంచాయతీలో వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేర కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరించిన గంగాధర నెల్లూరునియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి, మరియు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్యలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ రాజు స్థానిక సర్పంచ్ ధనుంజయ వర్మ, చందు వర్మ మోహన్ కుమారి ఎంపీటీసీలు సర్పంచులు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలి

### శ్రీకాళహస్తి ఒకటవ పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గోపి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ లో బాల్య వివాహాలు, చిన్నపిల్లలు, మహిళలు పట్ల జరిగే నేరాలు, సైబర్ క్రైమ్స్, డ్రగ్స్ పైన అవగాహన కార్యక్రమం శ్రీకాళహస్తి ఒకటవ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గోపి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, మహిళలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.






## ఘనంగా ఎస్‌కేఆర్ జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని పంచాయతీ కేంద్రం ఏ కొత్తకోటలో హరిహర హనుమదీశ్వర అయ్యప్ప సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోయకొండ మాజీ చైర్మన్ ఎస్.కె వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏ కొత్తకోటలో నిర్మాణంలో ఉన్న పలు ఆలయాల ఆవరణంలో కూటమి పార్టీల నాయకులు సన్నిహితుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరిగాయి. భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎస్.కె వెంకటరమణారెడ్డి ప్రసంగిస్తూ తన జీవితకాలం ఆలయాల పునర్నిర్మాణానికి ప్రజాసేవకు అంకితం చేస్తానని అన్నారు. ఏ కొత్తకోటలో ఆలయాలతో పాటు పేద ప్రజల వివాహ మహోత్సవాలకు కళ్యాణ మండపాన్ని సైతం నిర్మిస్తున్నట్లు వివరించారు. కళ్యాణ మండపంలో నిత్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన బోయకొండ గంగమ్మ ఆశీస్సులు కోసం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి మాజీ బోయకొండ చైర్మన్ రతీ దేవి, సోమల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, కూటమి పార్టీల నాయకులు జల్లి మనోహర ,ఏటవాకిలి సోమశేఖర్ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ బిజెపి నాయకుడు అయుబ్ ఖాన్ వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు ఎస్కేఆర్ సన్నిహితులు పాల్గొన్నారు.

## 12న గూడూరుకి బిజెఎంఎస్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జటావ్ రాక



**గూడూరు, మేజర్ న్యూస్ :** ఈనెల 12వ తేదీన ఆదివారం నాడు బిజెఎంఎస్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జటావ్ గూడూరుకి విచ్చేయుచున్నారని బిజెఎంఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నాలి మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వీరితోపాటు బిజెఎంఎస్ ముఖ్యమైన నేషనల్ లీడర్స్ పాల్గొంటారని, గూడూరు రెండవ పట్టణంలోని బ్రాహ్మణ సంఘ ఫంక్షన్ హాల్ నందు ఎంతో ప్రతిష్టాత్మకంగా కార్మికకర్షిక లోకాన్ని ఉద్దేశించి సభ నిర్వహించడం జరుగుతుందని, కావున గూడూరు పట్టణ నియోజకవర్గం తో పాటుగా చుట్టుప్రక్కల గ్రామాల నుంచి కూడా కార్మికకర్షకులు పాల్గొని సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో బాతీయస్థాయి టెక్నికల్ సదస్సు




**కోట, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా కోట మండలం విద్యానగర్ లోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల వేదికగా జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల సంచాలకులు డా. వి. విజయ్ కుమార్ రెడ్డి విచ్చేసి సాంకేతిక, సృజనాత్మకతల గురించి వివరించారు. భవిష్యత్తు పరిశోధకులు కి ప్రయోగాత్మకంగా ప్రదర్శించడానికి ఇవి ఆవిష్కర్తలుగా ఎదగడానికి, ఇలాంటి సదస్సులు ఉపయోగపడతాయని తెలిపారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణపై వైకాపా ప్రజా ఉద్యమం

**మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటుకరణ పై



శ్రీకాళహస్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాలు సేకరణ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోటి సంతకాలు సేకరణ పోస్టర్‌ను శ్రీకాళహస్తి కార్యాల యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఏర్పేడు మండల ఇంచార్జ్ గున్నేరీ కిషోర్ రెడ్డి,తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, నియోజవర్గం యువజన విభాగం అధ్యక్షుడు సురావారి సురేష్, గోర, ఉత్తరాజి శరవణ కుమార్,నియోజవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్, డాక్టర్ వింగ్ ప్రెసిడెంట్ శంకర్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధు రెడ్డి, యువజన విభాగం టౌన్ ప్రెసిడెంట్ ముని కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పసల కృష్ణయ్య,రైతు విభాగం జనరల్ సెక్రెటరీ వయ్యాల మనోహర్ రెడ్డి, ఫజల్, రంగయ్య, నారాయణ, శివ కుమార్ యాదవ్, పులి రామచంద్ర, గఫూర్, అశ కిరణ్ ముద్దుమూడి రవి, సురేంద్ర యాదవ్, కొత్త పాటి శ్రీనివాస్ రెడ్డి, కుమార్ ,అస్లాం, మురళి, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి దొంగ ఓట్లతో గద్దెనెక్కడమా

**చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఐ ఇంచార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ గద్దెనెక్కడం




ఎంతో సిగ్గు సిగ్గు అని చంద్రగిరి నియోజకవర్గం కాంగ్రెస్ ఐ ఇంచార్జ్ ఐడియా లోకేష్ రెడ్డి ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ ఐ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు,రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల పిలుపుమేరకు శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద దొంగ ఓట్లతో గద్దెనెక్కిన కేంద్ర ప్రభుత్వంపై పార్టీ శ్రేణులతో నిరసన వ్యక్తం చేశారు. ఓటు నమోదు, దొంగ ఓట్లను గుర్తించటం, ఓటు యొక్క విలువను తెలిపే కరపత్రాలను పంచిపెట్టారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఐరాల లోకేష్ రెడ్డి మాట్లాడుతూ"ఓట్ చోర్ -గద్దీ చోడ్" (ఓటు దొంగ గద్దె దిగు) అనే నినాదంతో తమ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం తెలుపుతున్నట్లుచెప్పారు.ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, అలాంటి ఓట్లను దొంగతనంగా నమోదు చేయించటం ఆ ఓట్లతోనే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తూ గెలవటం ఎంతో బాధాకరమన్నారు. 2024 ఎన్నికలకు ముందు చంద్రగిరి నియోజకవర్గంలో 60,000ల ఓట్లకు పైగా అప్పటి వైసిపి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దొంగ ఓట్లను నమోదు చేశారని, వాటిని తొలగించాలంటూ తిరుపతి ఆర్డీవో కార్యాలయం ముందు ప్రస్తుత ఎమ్మెల్యే పులివర్తి నాని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ పెట్రోల్ పోసుకొని కూడా ఉద్యమం చేపట్టారని గుర్తు చేశారు తీరా ఎన్నికల అనంతరం ఎమ్మెల్యేగా విజయం సాధించిన నాని ప్రస్తుతం అధికారంలో ఉండి కూడా గతంలో నమోదయిన దొంగ ఓట్లు తొలగించారా లేదా స్పష్టంగా చెప్పడం లేదన్నారు. అధికారులు ఓట్లకు సంబంధించి అధికారిక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని అయితే దొంగ ఓట్లుపై సమాచారం ఇవ్వకుండా దాటవేత ధోరణి పాటిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును తాము స్థానికంగానే ఉన్న పోలింగ్ కేంద్రంలో వేసుకోగలగాలని అప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం వస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారపక్షమైన అధికారులైన నిజమైన ఓటర్లతో జాబితాను తయారుచేసి ప్రజాస్వామ్యానికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని లేదంటే ప్రజాక్షేత్రంలో ఓటమి తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఐ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ స్వామి, తిరుపతి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ జ్యోతీశ్వర్ నాయక్, ఎన్ఎస్‌యుఐ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, పలువురు ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో సామాన్యులకు లాభం : ఎమ్మెల్యే





**నాయుడుపేట,మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి చొరవతో అందుబాటులోకి వచ్చిన జీఎస్‌టీ సంస్కరణల ఫలాలతో సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని.. సూపర్ జీఎస్‌టీ - సూపర్ సేవింగ్స్‌తో సామాన్యుల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తున్నా యని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ, టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు. ముందుగా పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బజారు విధుల్లో ర్యాలీగా దుకాణ దారులు, ప్రజలకు జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అంటు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో వచ్చిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వల్ల మధ్యతరగతి కుటుంబాలకు లబ్ధి చేకూరనుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఉపయోగించే విద్యా సామాగ్రిపై జీఎస్టీని పూర్తిగా తగ్గించడంతో వారి చదువులకు ఎంతో ఉపయోగపడనుందన్నారు. ప్రతి దుకాణం, సూపర్ మార్కెట్ల వద్ద సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్ మాట్లాడుతూ ప్రజలందరు ఆనందించే విధంగా జీఎస్టీని రెండు శ్లాబ్‌లకు తగ్గించడం శుభసూచికమన్నారు. గత ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలన వల్ల ప్రస్తుతం వ్యవస్థలన్నీ పునఃనిర్మించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న రామరాజ్య పాలనను చూసి ఓర్వలేక జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను అబద్ధాలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, ఓజిలి మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, చక్రపాణి, ముత్యాలయ్య, సుజాతమ్మ, జయరాం, సుబ్బారావు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి డైరెక్టర్. యం.సుబ్బయ్య**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత వైసీపీ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించి రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చివేశారని, కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యం గా పాలన సాగిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు సుబ్బయ్య పేర్కొన్నారు. మహిళా సంక్షేమం దిశగా దీపం- 2 పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు అంద చేస్తున్నామని, తల్లికి వందనం పథకం ద్వారా చదువుకునే ప్రతీ విద్యార్థికి నగదును అంద చేశామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా 20 వేలు అందచేస్తున్నామన్నారు. ఆగష్టు 15 వతేదీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సూపర్ హిట్ అయ్యిందన్నారు. ఆటో డ్రైవర్లు ఉపాధికి భరోసాగా వాహన మిత్ర పథకం ద్వారా ఏడాది కి రూ. 15వేలు వారికి అందజేశా మని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను వదిలి యువతకు మేలుచేసిన ప్రభుత్వమన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పాలన చేస్తున్నామని ఆయన అన్నారు.

## అందరికీ అందుబాటులో కార్పొరేట్ వైద్య సేవలు

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**
**నేడే చిత్తూరు పార్లమెంటు సభ్యుల వారి ఆధ్వర్యంలో చిత్తూరులో మెగా ఉచిత వైద్య శిబిరం**
**చిత్తూరు పి.వి.కే.యన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ దగ్గుమళ్ళ**


**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అందరికీ వైద్యం..., అందుబాటులో



కార్పొరేట్ వైద్య సేవలు అనే నినాదంతో.. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు వేదికగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించ తలపెట్టారు. ఉన్నత ఆశయంతో గ్రామీణ ప్రాంతాలకు సైతం కార్పొరేట్ వైద్య సేవలను అందించి, ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి చేయూతనివ్వాలనే దృఢ సంకల్పంతో..., జిల్లా కేంద్రమైన చిత్తూరులోని పి.వి.కే.ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆధ్వర్యంలో శనివారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.., రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఇచ్చిన పిలుపుమేరకు, కురుస్తున్న వర్షాల.. నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా.. ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం ,ఆరోగ్యశాఖ అధికారులు ప్రముఖ పాత్ర పోషించనున్నారు.ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో పేరొందిన ప్రముఖ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించే.. నైపుణ్యం ఉన్న వైద్యులు ఇందులో పాల్గొంటారు. రక్త పరీక్షలు, కంటి పరీక్షలు, ఈసీజీ, యుఎస్‌జి పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు. ఎముకలు, మోకాలు, గుండె, నరాలు, చెవి, ముక్కు, గొంతు, గర్భవతులు ప్రసూతి, చిన్నపిల్లలు, కంటికి సంబంధించి.., సుమారు 37 వ్యాధులకు ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి వైద్య సేవలను అందించడంతోపాటు, ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నారు. అలాగే 45 సంవత్సరాలు పైబడిన వారికి రీడింగ్ గ్లాసులను, వయోవృద్ధులకు వైద్యులు సూచించిన మేరకు కంటి అద్దాలను ఉచితంగా అందివ్వనున్నారు. ఈ నేపద్యంలో శుక్రవారం సాయంత్రం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..., చిత్తూరులోని పీ.వీ.కే.ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరుకొని, మెగా ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం చేపట్టిన ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలు తరహాలో అన్ని ఉత్సవాలను విజయవంతం చేయాలి

## టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు దిగ్విజయం అయిన నేపథ్యంలో అదే స్ఫూర్తితో తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలను, వైకుంఠ ఏకాదశి, రథసప్తమి వేడుకలను విజయవంతం చేయాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల తర్వాత సమీక్ష సమావేశం శుక్రవారం తిరుపతి మహతి ఆడిటోరియంలో నిర్వహించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ఎటు చూసినా ఈసారి అనూహ్యంగా సానుకూల వాతావరణం కనిపించిందని టిటిడి ఈవో తెలిపారు. భక్తులకు టిటిడి కల్పించిన సౌకర్యాలపై గ్యాలరీలు, క్యూలైన్లలోని భక్తులు 100శాతం సంతృప్తిని వ్యక్తం చేయడం గమనార్హమన్నారు. బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఆహ్వానించేందుకు వెళ్లిన సమయంలో సిఎం పలు సూచనలు చేశారని, టిటిడి ఛైర్మెన్ బీఆర్‌నాయుడు, పాలక మండలి సభ్యులు, జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీస్ విభాగం, టిటిడిలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయం, శ్రీవారి సేవకుల సేవలు, భక్తులు, మీడియా సమిష్టి సహకారంతో విజయవంతం అయ్యాయన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల ప్రారంభం నుండి చివరి రోజు వరకు పని చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మోత్సవాల ప్రారంభం రోజునే దేశ ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన, పీఏసీ – 5 ప్రారంభోత్సం తదితర కార్యక్రమాలు ఉన్నా అందరూ సమిష్టిగా పనిచేశారన్నారు. బ్రహ్మోత్సవాలలో గ్యాలరీలలోను, క్యూలైన్లలోను, గరుడ సేవ రోజు ప్రణాళికా బద్ధంగా ప్రతి ఒక్క భక్తుడికి అన్నప్రసాదాలు అందించేలా, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేందుకు





పారిశుద్ధ్య పనులు చేశారని, ఆకట్టుకునేలా విద్యుత్ కాంతులు, పుష్ప అలంకరణలు, రవాణా, ట్రాఫిక్, తదితర సేవలలో అందరూ చిత్తశుద్ధితో పనిచేశారన్నారు. అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలకు ప్రణాళికాబద్ధంగా సౌకర్యాలు కల్పించేలా మూడు నెలల ముందు నుండే మార్గదర్శిని రూపొందించామన్నారు. అనివార్య కారణాలతో రాలేకపోయినా ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు కాన్ఫరెన్స్‌లతో సమీక్షించుకున్నామన్నారు. టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు, అనుభవజ్ఞులైన ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ సూచనలతో సమిష్టిగా పనిచేశారన్నారు. బ్రహ్మోత్సవాలపై ప్రతి అంశాన్ని నమోదు చేసుకుని రాబోవు రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు జేఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ, ప్రతి రోజూ అధికారులతో సమీక్షించుకుంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అందరూ ఒక టీం వర్క్‌గా పని చేశారన్నారు, ముఖ్యంగా మాడ వీధులతో పాటు బయట క్యూలైన్లలోని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నప్రసాదాలు, మంచినీరు, మజ్జిగ, పాలు, బాదం పాలు అందించేందుకు సిబ్బంది చక్కగా పని చేశా రన్నారు. ఇదే స్ఫూర్తితో సమన్వయంతో తిరుచానూరు పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఎస్పీఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ భక్తుల రద్దీని నియంత్రించేందుకు క్యూలైన్లు ఏర్పాటు, టిటిడి, విజిలెన్స్, పోలీసులు సమన్వయంతో పనిచేశారన్నారు. ఈ ఏడాది టెక్నాలజీ సేవలను బాగా సద్వినియోగం చేసుకున్నామన్నారు. కమాండ్ కంట్రోల్ నుండి ఎప్పటికప్పుడు సమీక్షించుకుని తిరుమల, తిరుపతిలలో పార్కింగ్ సమస్య లేకుండా, వృద్ధులకు సేవలు, చిన్న పిల్లలకు జియో ట్యాగ్ సిస్టం ఏర్పాటు, సోషల్ మీడియా, సైబర్‌వింగ్ చాలా అప్రమత్తంగా పనిచేశారన్నారు. టిటిడి సివిఎస్వో కె.వి. మురళీ కృష్ణ మాట్లాడుతూ, టిటిడి ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించడం ఆనందం వేసిందన్నారు. ఈ ఏడాది అదనంగా 40 వేల మంది భక్తులు వచ్చినా పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. టిటిడి నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ మరింత జాగురూకతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి, పోలీసు ఉన్నతాధికారులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్సీ శ్రీకాంత్, కడ పీడీ వికాస్





మర్మత్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కుప్పం బైపాస్ రోడ్డు క్రిష్ణగిరీ సర్కిల్ నుండి తెలుగుదేశం పార్టీ కార్యాలయం సర్కిల్ వరకు రోడ్డు విస్తరణ పనులను వారు పరిశీలించారు. బైపాస్ రోడ్లోని క్రిష్ణగిరి సర్కిల్ వద్ద నుంచి టీడీపీ కార్యాలయం వరకు రోడ్డు విస్తరణ, సర్వీస్ రోడ్, ఫుడ్ స్ట్రీట్ తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ ప్రాంతంలో తరచూ యాక్సిడెంట్లు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డు డివైడర్లు ఏర్పాటు అంశంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కడ అడ్వైజర్ సభ్యులు ఎస్ రాజ్ కుమార్, రెస్కో ఛైర్మన్ వీజీ ప్రతాప్ కుమార్, మున్సిపల్ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అధికారులు,టీడీపీ నాయకులు, మరియు కూటమి ప్రభుత్వ నాయకులు, ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ కంపెనీ అగ్ని ప్రమాదంపై ఎమ్మెల్యే బొజ్జల స్పందన

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం చింతలపాలెం





సిఎంఆర్ కంపెనీలో ప్రమాదంపై ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్పందించారు. ప్రమాదానికి కారణమైన వివరాలు అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారులకు విషయాన్ని తెలిపి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఘటన ఎలా జరిగిందనే దానిపై విచారణ జరిపి తదుపరి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది, బాధిత కుటుంబాలను చరవాణి ద్వారా పరామర్శించి వారికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# జీఎస్టీ 2.0 ఎగ్జిబిషన్‌కు అనూహ్య స్పందన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలు 2.0లో భాగంగా తగ్గిన జిఎస్టి రేట్లకు అనుబంధంగా తిరుపతి శిల్పారామంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ కు అనూహ్య స్పందన లభించింది. శుక్రవారం ఈఎగ్జిబిషన్ను తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, లు ప్రారంభించారు.. ఎగ్జిబిషన్ లో వంట ఇంటి సామాన్లు, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, కార్లు, స్కూటర్లు, సోలార్,ఇతర వస్తువులకు సంబంధించి సుమారు 30కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేశారు ఈ స్టాల్స్ లో తగ్గిన జిఎస్టి రేట్లు వివరములు తద్వారా వస్తువుల ధరలపై వ్యత్యాసాన్ని వినియోగదారులకు వివరించారు. ఇందులో మహిళలు అధికంగా పాల్గొన్నారు. ఎగ్జిబిషన్లో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను రీజనల్ జీఎస్టీ ఆడిట్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయ అడిషనల్ కమిషనర్ కే నాగేంద్ర పరిశీలించారు వ్యాపారస్తులు, మహిళ వినియోగదారులతో మాట్లాడి మార్కెట్లో జిఎస్టి తగ్గింపు ధరలను అమలు చేస్తున్నారా లేదా అన్న విషయాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మోహన్ రాజు,రాష్ట్ర నాయకులు కే వి చౌదరి, వాసవి ఏజెన్సీ అధినేత ఏవి రమణ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# టపాసుల దుకాణందారులతో డీఎస్పీ సమీక్ష

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మండలంలో ఉన్న టపాసుల దుకాణ నిరోహణ దారులతో నగరి డిఎస్పి సయ్యద్ మహమ్మద్ అజీజ్ కార్వేటినగరం సర్కుల్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రాకర్స్ షాప్ వారితో మీటింగ్ పెట్టుకుని అక్కడ తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేస్తూ, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తెలుపుతూ అలా తీసుకొని ఎడల వారిపై చర్యలు తీసుకోబడునని తెలపడం అయినది. ఈ కార్యక్రమంలో సీఐ హనుమంతప్ప ఎస్సై రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# హోం మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా, వెదురు కుప్పం మండలం, దేవళంపేటలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన నేపథ్యంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత శనివారం గంగాధర నెల్లూరులో పర్యటించనున్నారు. దీనికి సంబంధించి, శుక్రవారం సాయంత్రం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు దేవళం పేటకు చేరుకుని, ఇక్కడ కూటమి నాయకులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అంతేకాకుండా దేవళం పేటలో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ విషయమై జీ.డీ.నెల్లూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,దళిత సంఘాల నేతలతో సమాలోచనలు చేసారు. స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బహిరంగ సభను విజయవంతం చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వారికి దిశ నిర్దేశం చేశారు. అదే సమయంలో ఉన్నతాశయంతో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పిలుపునిచ్చారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తో పాటు చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, వెదురు కుప్పం మండల పార్టీ అధ్యక్షులు లోకనాథ రెడ్డి, యాదవ సాధికార జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, పెనుమూరు మండలం టిడిపి మండలాధ్యక్షులు రుద్రయ్య నాయుడు,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తలారి రెడ్డెప్ప, మాజీ జిల్లా పార్టీ కార్యదర్శి మోహన్ మురళీ , స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

